ANDHRA BHOOMI Regd. No. H/SD-6.
SECUNDERABAD ANDHRA PRADESH

Grams "BHOOMI"
Offices: Three Lines—72124
Phones: Editorial—72127

ఉదయం * *

Largest Circulated Telugu Daily Published from the Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

సంపుటి: 16 పంచిక 59 * సికిందరాబాద్ 30-11-1975 ఆదివారం * 8 పేజీలు 25 పైసలు

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1974 జనవరి 1 నుంచి
క్యాబినెట్ 249 సెం.మీ. వరకు సెం.మీ. 14 4.40
కంట్రాక్టు 250 సెం.మీ. 12 కాలమ్స్ 8.80
కంటెంపరరీ టెండర్లు, కోర్టు నోటీసులు 5.50
కంటెంపరరీ అర్థశోకవ్యాపారాలు సెం.మీ. 4.40
స్టాండర్డ్ క్యాబినెట్ [illegible]
కరపత్రాలు 120 స్టాండర్డ్ 12 కాలమ్ [illegible]
(పరోక్షాన్ని 20% అదనం)
వివరాలకు — మేనేజర్ సర్క్యులేషన్స్ మేనేజర్

వాడకానికి కార్యాలయానికి మన్నికకు గుర్తించుకోండి
గణేష్ రోలింగ్ షట్టర్స్
తయారు చేయువారు:
గణేష్ రోలింగ్ షట్టర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్క్స్
17-3-1024, కవాడిగూడ, సికిందరాబాద్-3 ఫోన్: 77754

113572

బహుగుణ రాజీనామా ఆమోదం

జయప్రకాశ్‌కు తిరిగి రక్తశుద్ధి

బొంబాయి, నవంబరు 29

సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఆరోగ్య పరిస్థితిలో మార్పేమీ లేదని. నిన్నటిలాగే ఆయన ఉత్సాహంగా ఉన్నారని ఇస్లోక్ అనుమతి అధికారి డాక్టర్ యస్. కె. మెహతా నేడు ప్రకటించారు.

శ్రీ జయప్రకాశ్‌కు ఈ రోజు రక్తశుద్ధి చేస్తున్నారు. ఆయన రక్తాన్ని శుద్ధి చేయడం ఇది రెండవసారి.

అనుమతి అధికారులు ఈ రోజు ఆయనను పరామర్శించడానికి ఎవరికీ అనుమతి ఇవ్వలేదు.

కొంతకాలం రాష్ట్రపతిపాలన విధించాలని గవర్నరు సిఫార్సు

లక్నో, నవంబర్ 29 (యు.ఎన్.ఐ)

ఉత్తర ప్రదేశ్ గవర్నర్ డాక్టర్ ఎం. చెన్నారెడ్డి నేడు ముఖ్య మంత్రి పదవికి శ్రీ బహుగుణ రాజీనామాను ఆమోదిస్తూ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు పూర్తయ్యేవరకు పదవిలో కొనసాగాలని ఆయనను కోరారు.

ముఖ్యమంత్రి శ్రీ బహుగుణ నేడు మంత్రివర్గ సమావేశం ముగించుకొని రాజభవన్‌కువెళ్లి రాజీనామా లేఖను గవర్నర్‌కు సమర్పించారు. అ తరువాత ఆయన తానే స్వయంగా కాదనడువుకొని అసెంబ్లీ హాస్టల్‌కు వెళ్లారు. నేటినుండి ఆయన అక్కడనే బసచేస్తారు.

కొంతకాలంపాటు ఉత్తరప్రదేశ్‌లో రాష్ట్రపతిపాలన విధించాలని గవర్నరు డాక్టర్ ఎం. చెన్నారెడ్డి నేడు తన నివేదికలో రాష్ట్రపతికి సూచించారు.

డాక్టర్ చెన్నారెడ్డి తన నివేదికను ఇవాళ్రాత్రి ఒక ప్రత్యేక దూతద్వారా రాష్ట్రపతికి పంపారు.

కొద్దికాలంపాటు రాష్ట్రపతిపాలన విధించడంవల్ల కాంగ్రెస్ తనసమర్థపార్టీకి నూతన నాయకుని ఎన్నుకోవడానికి అవకాశమేర్పడుతుందని డాక్టర్ రెడ్డి మధ్యాహ్నం అన్నట్టు తెలిసింది.

అందుకు వీలుగా రాష్ట్ర శాసనసభను కొంతకాలంపాటు స్థగితంచేసి ఉంచాలని గవర్నరు తన నివేదికలో రాష్ట్రపతికి సిఫారుచేశారు.

కేంద్రప్రభుత్వం గవర్నరు నివేదికను పరిశీలిస్తున్నది. ఇలాగ రాత్రికో లేక రేపో ఢిల్లీలో ఉంటానని గవర్నర్ సమాధానమిచ్చారు.

భవిష్యత్తు ఏర్పాట్లను గురించి కేంద్రం సమాధానం ఎప్పుడు అందుతుందని ప్రశ్నించగా నేడోరేపో సమాధానం వస్తుందని ఆయన చెప్పారు. బహుగుణ రాజీనామా లేఖను కూడ సమర్పించిన సమాధానాన్ని ఆయన చదివి వినిపించారు ఈ రెండు లేఖలు హిందీ భాషలోనే ఉన్నాయి.

శ్రీ బహుగుణ ఆ తరువాత విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఐక్యతాసాధనకై తన కృషిని కొనసాగిస్తానని చెప్పారు. పార్టీలో ఒక విన్న వర్గానికి ఐక్యత అంటే ఇష్టంలేదు మాట నిజమేనని ఆయన అన్నారు.

"రాష్ట్రమూ, రాష్ట్ర ప్రజలూ, పార్టీకి ఉజ్వల భవిష్యత్తు నేకూరాలన్న కోర్కెతో నేను నా పదవికి రాజీనామా చేశాను"

ఎందుకు రాజీనామా చేశారని అడిగితే పెద్దలెవరినో సమయం వచ్చినప్పుడు చెప్తానంటే సమాధానమిచ్చారు. రాజకీయ వాదులు పదవి నుండి విరమించుకోవడానికి తగిన సమయాన్ని ఎంచుకుంటారు అని ఆయన అన్నారు.

రాజీనామా చేయాలని ప్రధాని ఇందిరా గాంధీ కోరారా? "అని ప్రశ్నించగా ఆమె చెప్పలేదు కాని రాజీనామా ప్రతిపాదనకు ఆమె విముఖం కాదు అని శ్రీ బహుగుణ సమాధానమిచ్చారు.

ప్రభుత్వ బాధ్యత వహించుకుంటేనే ఒక నెలకువెలే కాంగ్రెస్ పార్టీకి ఎక్కువ నష్ట చేయదానికి అవకాశం ఉండబోదన్న అభిప్రాయం ఏర్పడడంతో కాను రాజీనామా చేశానని ఏమో ఒకటి ఎందుకోసంలనిపిచ్చే పార్టీ పార్టీకోసం పార్టీలో ఐక్యతాసాధనకోసం కృషిచేయడానికే కాను పంచుకున్నానని శ్రీబహుగుణ ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు.

పలోన్నాది. పాలిస్తు ఇత్తులకు వ్యతిరేకంగా తన పోరాటాన్ని సాగిస్తానని పేదలకు బంజరు భూముల నత్తరు ఎంపిజీ కోసం. బలహీనవర్గాల సంక్షేమంకోసం వాటుపడతానని. స్త్రీలోలాలు పాత్రీలో ఐక్యత సాధనకోసం కూడా కృషి చేస్తానని ఆయన చెప్పారు.

రాష్ట్ర ప్రజలు ముఖ్యంగా ప్రభుత్వోద్యోగులు, విద్యార్థులు తనమీ ఇ ం కాలం సంపూర్ణంగా విశ్వాసంతోడంగా నడుచుకుంటారని వారికి తాను కృతజ్ఞుడనని ఆయన చెప్పారు.

రాష్ట్ర ప్రజలు ముఖ్యంగా ప్రభుత్వోద్యోగులు, విద్యార్థులు తనమీ ఇ ం కాలం సంపూర్ణంగా విశ్వాసంతోడంగా నడుచుకుంటారని వారికి తాను కృతజ్ఞుడనని ఆయన చెప్పారు.

సమీప భారతదేశం అణుసాధనాన్ని ప్రేల్చినందుకు కెనడా కొనసాగిస్తూ ఇండియాలో రెండు రియాక్టర్లు నిర్మించడానికి అవసరమైన భాగాలు అణుసహకారాన్ని ఎగుమతి నిలిపివేసింది. అయితే ఆహార సహాయం కొనసాగించింది.

అంటేరాక ఈ ఏడు కెనడా భారత దేశానికి సుమారు 80 కోట్ల డాలర్ల సహాయం అందజేస్తున్నది.

గుప్తధనం వెల్లడి చేసేవారిపై చర్యలకు వ్యక్తి

ఆర్డినెన్స్ జారీ

న్యూఢిల్లీ, నవంబరు 29 (యుఎన్ఐ)

'డిసెంబరు 31 లోపల గుప్తధనం, గుప్తసంపద వివరాలను స్వచ్ఛందంగా వెల్లడించేవారికి స్వర్ణనియంత్రణ, కస్టమ్స్ సుంకంకింద గైర్హాజరు సంపద స్వాధీనం. జరిమానా విధింపు. ప్రాసిక్యూషన్ తర్వాత నుండి రక్షణ కలిగిస్తూ రాష్ట్రపతి నేడొక ఆర్డినెన్సు జారీచేశారు.

ఈ మేరకు ఈ ఆర్డినెన్సు అక్టోబరు నెలలో ప్రకటించిన స్వల్పకాల నోటీసు పథకానికి కొన్ని సవరణలను చేస్తున్నది. అనగా, ఇంగ్లాండు రూపంలోగాని, ఇతరదేశాలకు రూపంలోగాని ఉండే గుప్త సంపదను వెల్లడించేవారికి స్వర్ణనియంత్రణ శిక్షలు, కస్టమ్స్ సుంకం రద్దు చేశారు. ఈ ఆర్డినెన్సు మీద పార్లమెంటు ఈ శీతాకాలపు సమావేశంలో ఆమోదం పొందుతుంది.

విశాఖలో పెన్షన్ మహాసభకు ప్రధాని ప్రారంభోత్సవం

హైదరాబాద్, నవంబర్ 29 (యు.ఎన్.ఐ)

విశాఖపట్నంలో వచ్చేఆదివారం మూడవ జాతీయ పెన్షనర్ల మహాసభకు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ ప్రారంభోత్సవం చేస్తారు.

ఉపఖండంలో శాంతిని విచ్ఛిన్నపరచే వైఖరులపట్ల భారత రష్యాల ఆందోళన

న్యూఢిల్లీ, నవంబరు 29 (పి.టి.ఐ)

భారత ఉపఖండంలో శాంతి సుస్థిరతలను దెబ్బతీసే వైఖరులపట్ల భారతదేశముతో సమానంగా రష్యా ఆందోళన వెలిబుచ్చింది.

ఉపఖండాల విదేశాంగ శాఖా ప్రతినిధుల మధ్య జిన్న మాస్కోలో ముగిసిన చర్చలలో భారత ఉపఖండం పరిస్థితులు ప్రస్తావనకు వచ్చినట్లు ఇక్కడి అధికార వర్గాలవారు చెప్పారు.

ఈ సంభాషణలలో భారత ప్రతినిధి వర్గానికి నాయకత్వంవహించిన విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ కేవల్‌సింగ్ నేడు ఇదేయం ఇక్కడకు చేరుకున్నారు. భారత ఉపఖండం పరిస్థితి గురించి ముఖ్యంగా బంగ్లాదేశ్ పరిణామాల గురించే ఉభయ దేశాల ప్రతినిధివర్గాలు ప్రముఖంగా చర్చించినట్లు తెలిసింది.

భారతదేశం అనుసరిస్తున్న అణిచివేత విధానాన్ని పొరుగుదేశాలతో స్నేహపూర్వకంగా ఇండియా చేస్తున్న కృషిని రష్యా అమితంగా అభినందించినట్లు తెలిపింది.

దేశంలో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ ప్రవేశపెడుతున్న సాంఘిక ఆర్థిక సంస్కరణలవల్ల రష్యా వారు కుటుంబ హర్షాన్ని వెలిబుచ్చినట్లు తెలిసింది అత్యంత కిష్టకరమైన పరిస్థితుల్లో ఆదుకోవటంలో ప్రధాని ఇందిరకనవరిచిన నిశితమైన వారు సంతోషిస్తున్నట్లు కూడా తెలియవచ్చింది.

రష్యా పర్యటన సందర్భంగా శ్రీ కేవల్‌సింగ్ బ్రెజ్నేవ్, కోసిగిన్ ముఖ్యుగు ప్రముఖ రాయకులను కలుసుకున్నారు.

బంగ్లాదేశ్‌లో అస్థిరత, శాంతి భద్రతలు సంగం పాటిల్లే పరిస్థితులవల్ల భారత రష్యాలు ఆందోళన వెలిబుచ్చినట్లు శ్రీ కేవల్‌సింగ్ నేడక్కడి ఢిల్లీ రేడియోకిచ్చిన ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఈ ప్రాంతంలో శాంతి క్షేమతకు ఉల్లంఘనలు ఏవన అవసరంగలదని. మతకలహాలు తలెత్తకుండా చూడాలని రష్యా నాయకులు అభిప్రాయపడినట్లు కూడా శ్రీ కేవల్‌సింగ్ చెప్పారు.

ఇదేవేళలు సంబంధించిన అంశాలు అంతర్జాతీయ సమస్యల గురించి ప్రధానంగా చర్చించినట్లు అధికారులు చెప్పారు ఇరుదేశాల మధ్య ప్రమేయం గల స్నేహ సహకారాలు అవగాహన యీ చర్చలలో వ్యక్తమయినట్లు కూడా అధికారులు చెప్పారు.

ఆయన పేర్కొన విదేశాంగశాఖ సహాయ కార్యదర్శులు శ్రీ పి. కె. దామోదరన్, శ్రీ జస్. పి. కైస్. డిప్యూటీ కార్యదర్శి శ్రీ సిద్ధార్థసింగ్ ఉన్నారు.

రష్యా ప్రధాని అలెక్సీకొసిగిన్‌తోను, రష్యా విదేశాంగమంత్రి అంద్రిగ్రోమికోతోను, రష్యా వాణిజ్యమంత్రి వికొలాయ్ పాలోలిచెవ్‌తోను శ్రీకేవల్‌సింగ్ విడివిడిగా చర్చలు జరిపారు. కొసిగిన్‌కు భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఇచ్చిన ప్రత్యేక సందేశాన్ని అందజేశారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి పీఠమెంకి రష్యా సంవర్షవార్షికోత్సవాలకన్న ఆహ్వానాన్ని వారు వ్యక్తపరిచారు. ప్రధానికి వారు తమ శుభాకాంక్షలు తెలిపారు.

ఇల్పుత్తరంగంలో పరిస్థితిగురించి శ్రీ కేవల్‌సింగ్ రష్యా విదేశీ ఆర్థిక సంబంధాల శాఖ జాతీయ కమిటీ అధిపతి పెవెనోస్కెచ్ కోసిగిన్‌తో చర్చించారు.

చర్చ అయిదారోజుల్లో ఇరు దేశాల మధ్య వాణిజ్యాన్ని రెట్టింపుచేసే విషయమై ఆయన రష్యా విదేశీ వాణిజ్య మంత్రినికొలాయ్‌పాలో లిచెవ్‌తోతర్చించారు.

భారత-ఫ్రాన్స్ సాంస్కృతిక ఒప్పందం

న్యూఢిల్లీ, నవంబర్ 29 (పి. టి. ఐ)

భారత, ఫ్రాన్స్ దేశాలమధ్య విద్య కళలు, సంస్కృతి, పర్యాటం, సాంకేతిక శాస్త్రం, ప్రజారోగ్య ప్రచార పాత్రలు, ఆరోగ్యం, వ్యవసాయం మొదలైన రంగాలలో పరస్పర సహకారానికి సంబంధించిన ఒక ఒప్పందం ఇక్కడ సంతకాలు జరిగాయి.

ఇండియాకు అణుశక్తి సంబంధమైన సహాయం చేయబోనని కెనడా ప్రకటన

అట్టావా, నవంబర్ 28 (పి. పి.)

అణుశక్తి వినియోగంవిషయమై భారతదేశంలో ప్రస్తుతంగల పరిస్థితులకనుగుణంగా ఇక ఏ విధమైన సహాయం ఇవ్వబోనని 1947 నుండి ఆరంభించి కాంగ్రెస్ పార్టీ ఉత్పత్తి గ్రంథం రచిస్తానని ఆయన సమాధానమిచ్చారు.

మీ భవిష్యత్ కార్యక్రమ సమితికి ఆయనను ఒక విలేకరి ప్రశ్నించగా ఇక్కడ లక్నోలోనే ఉంటానని 1947 నుండి ఆరంభించి కాంగ్రెస్ పార్టీ ఉత్పత్తి గ్రంథం రచిస్తానని ఆయన సమాధానమిచ్చారు.

మంత్రివర్గ సమావేశం

హైదరాబాద్, నవంబర్ 29 (యు.ఎన్.ఐ)

రేపు ఉదయం 11 గంటలకు రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరుగనున్నదని రాష్ట్ర సమాచార శాఖ వర్గాలు తెలిపాయి.

ఆసెంబ్లీ సభ్యులకు నియమావళి

బెంగళూరు (మైసూరు), నవంబర్ 29 (యు.ఎన్.ఐ.)

కార్యదర్శి. అసెంబ్లీ సభ్యులకు ప్రవర్తనా నియమావళి రూపొందించాలని సభ్యులకేక్ ముఖ్యమంత్రి శ్రీ వీ.పి. రెడ్డి అన్నారు.

రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ సభలో ఆయన నిన్న ఇక్కడ మాట్లాడుతూ, తమకు పార్లమెంటులో ప్రభుత్వమైన మెజారిటీ ఉన్నప్పటికీ, సామాజిక ఎదిగిన కొద్దీ పాలనకు కాంగ్రెసు వాదులు ప్రయత్నించాలని అన్నారు.

ముషివల్లిలో ఇద్దరు బాలికలు సజీవ దహనం

హైదరాబాద్, నవంబర్ 29 (యు.ఎన్.ఐ)

మహబూబ్‌నగర్ జిల్లా ముషివల్లి గ్రామంలో మొన్న గురువారంనాడు నాలుగేళ్ళు, ఆరేళ్ళ వయస్సుగల ఇద్దరు బాలికలు అగ్నిప్రమాదంలో సజీవదహనమయ్యారు. తమ ఇద్దరు బాలికలు ఇంట్లో నిద్రపోతుండగా తాళ్ళ వాయువ్య పొయ్యిలో అగ్ని అర్పకుండా ఇట్టా వీరి వెళ్ళింది. ఆవరణలోంచి తుఱుగ్నిప్రమాదం సంభవించింది.

సహకార చట్టం సవరణకు ప్రభుత్వం సంసిద్ధత

రత్నప్రభావతి అభినందన సభలో ముఖ్యమంత్రి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 29

నూరుతున్న సాంఘిక అసమానతల దృష్ట్యా సహకార చట్టాన్ని సవరించడానికి ప్రభుత్వం సిద్ధమేనని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడిక్కడ ప్రకటించారు.

శ్రీ వెంగళరావు నేడిక్కడి ఆంధ్ర ప్రదేశ్ కేంద్ర సహకార భూమి తనఖా బ్యాంకు వర్కర్స్ అసోసియేషన్ శ్రీ బి. రత్నప్రభావతి అభినందన సభకు ప్రారంభిస్తూ పై ప్రకటన చేశారు.

శ్రీ రత్నప్రభావతి బ్యాంకు వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలిగా పనిచేసినందుకు బ్యాంకు సిబ్బంది ఆయనను అభినందించడానికి ప్రత్యేకంగా పరిచయోత్సవం చేశారు.

ముఖ్యమంత్రితోపాటు అసెంబ్లీస్పీకరు శ్రీ ఆర్. విశ్వనాథరెడ్డి, వ్యవసాయ మంత్రి శ్రీ జి. బాలకృష్ణరావు, విద్యామంత్రి శ్రీ ఎం.వి. కృష్ణారావు, పశుసంవర్ధక శాఖ మంత్రి శ్రీ జి. రామారావు, పరిశ్రమల మంత్రి శ్రీ పి. జనారెడ్డి, కౌన్సిల్‌లో విప్ నిమ్మ శ్రీ టి. పాండురంగం, సహకార శాఖమంత్రి శ్రీ వి. సుబ్బారావు, ప్రాథమిక భూమి తనఖా బ్యాంకుల అధ్యక్షులు, సహకార సంఘాల రిజిస్ట్రార్ శ్రీ టి. లక్ష్మీరెడ్డి రిజిస్ట్రార్ బ్యాంకు అధికారులు ఇంకా సహకారోద్యమ నాయకులు అనేకులు శ్రీ రత్నప్రభావతి బ్యాంకు వర్కర్స్ అసోసియేషన్ చేసిన సేవను కొనియాడారు.

చిన్న రైతులకు ముఖ్యంగా బలహీన వర్గాలవారికి సహాయం చేయడానికి బ్యాంకును అత్యుత్తమసాధనంగా రూపొందించడానికి చైతన్యవంతమైన నాయకత్వం క్రింద సాగిన కృషిని వారు ప్రశంసించారు.

సమావేశానికి సహకార మంత్రి శ్రీ జి. బాలకృష్ణరావు అధ్యక్షత వహించారు.

పేదరైతులు చేతివృత్తులవారి పరిస్థితి మెరుగుపడడానికి మూలధనాన్ని బ్యాంకు చేయగలదని కృషి పరిశోధనా ఇంచిన చెబుతూనే గ్రామాలలో అర్థికంగా బలహీనంగా ఉన్న వర్గాలకు కావలసిన అవసరాలను బ్యాంకు అందజేయడానికి పనిచేయడానికి వారికి తోడ్పడాలని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నారు.

ఈ మధ్యకాలంలో భూమి తనఖా బ్యాంకులు ఇతర బ్యాంకులు బలహీన వర్గాలవారికి బాకీపడ్డ సహాయం చేస్తున్నందుకు ఆయన తన హర్షం ప్రకటించారు.

సమాజంలో ఒకటిమండి 19 రోజుల వరకు జరిగిన రాష్ట్రావతరణ వంద సంవత్సరాల్ ఉత్సవాల సందర్భంగా బలహీన వర్గాలవారికి బాకీపడ్డ సహకారం బ్యాంకు చేయగలదని ముఖ్యమంత్రి వివరించారు.

సహకారోద్యమానికి అంకితమై పనిచేసే వ్యక్తులు సహకారసంస్థలకు అధ్యక్షులు కావడానికి వీలుగా ప్రభుత్వం చట్టాన్ని సవరించగలదని ఆయన చెప్పారు.

శ్రీ జె. బాలకృష్ణరావు మాట్లాడుతూ చిన్నరైతులందరికీ ఆర్థిక సహాయం అందజేయడం ఎక్కువ ఉద్దేశమని ఈ లక్ష్యాన్ని సాధించడానికి బ్యాంకు ఉద్యోగులంతా కృషిచేయాలని అన్నారు.

ప్రముఖ సహకార వాదులు శ్రీ సీతారామదాసు, శ్రీ పంచనాథరెడ్డి, రిజిస్ట్రార్ బ్యాంకు డిప్యూటీ రిజిస్ట్రార్ పి. జయగోపాల్, రాష్ట్ర మార్కెటింగ్ సమాఖ్య వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ జనార్దనరావు, శ్రీ రత్నప్రభావతి చేస్తున్న సేవను కొనియాడారు.

ఉత్సవకమిటీ ఆధ్యక్షులు శ్రీ పి. రంగయ్య స్వాగతం చెప్పారు. శ్రీ ఎస్. ఎస్. కొండయ్య సన్మానపత్రం సమర్పించారు. శ్రీ సి. హెచ్. ఎ. జె పి. మూర్తి శ్రీ వేణుగోపాలరావులు సన్మానపత్రం చదివారు.

ముఖ్యమంత్రి చిత్రపటాన్ని శ్రీ దశరథరామిరెడ్డి శ్రీ సరస్వతి చిత్రపటాన్ని శ్రీ బొక్కారావు ఆవిష్కరించారు. విద్యామంత్రి శ్రీ ఎం.వి. కృష్ణారావు ప్రత్యేక సంచికను విడుదల చేశారు. శ్రీ సరస్వతి సముచిత రీతిని సమాధానం చెప్పారు.

కొత్త తోకచుక్క

కెనిపా నవంబర్ 29 (పి.టి.ఐ)

ఇంతవరకు కనుగొనని ఒక కొత్త తోకచుక్కను, సుమారు మూడు వేల పాలపుంతలను ఒలిలోగ్ ఆ పిల్లి పర్వతంపై గల అబ్జర్వేటరీ నుండి గుర్తించారు ప్రస్తుతం అస్పష్టంగా ఇన్ఫ్రారెడ్ తోకచుక్క వచ్చే సంవత్సరం మామూలు కంటికి కూడా కనుపించ వచ్చునని భావిస్తున్నారు. ఇది నిన్న ఫిబ్రవరి 26 నాటికల్లా సూర్యునికి మూడు కోట్ల కిలోమీటర్ల దూరంలోకి రావచ్చునని అబ్జర్వేటరీ వారు పేర్కొన్నారు.

ఈ తోకచుక్కను, బాగా కనుగొన్న ఆర్.ఎం. వెస్ట్ పేరు పెట్టారు.

పంక్తిరేవుల పరిశీలనవల్ల ఇంతవరకు 27 వేల ఎకరాల భూమి లభ్యం

రెవెన్యూమంత్రి నర్సారెడ్డి వెల్లడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 29

భూసంస్కరణల చట్టాన్ని ఇప్పటికి 35,700 డిక్లరేషన్లను పరిశీలించగా 26,354 ఎకరాల మిగులుభూమి తేలినట్లు రాష్ట్ర రెవెన్యూ మంత్రి శ్రీ పి. నరసారెడ్డి తెలియజేశారు.

ఆయన నేడిక్కడి ఎత్తిన విలేకరులతో మాట్లాడుతూ మొత్తం నాలుగులక్షల డిక్లరేషన్లలో 101,000 డిక్లరేషన్ల ప్రాథమిక పరిశీలన పూర్తయిందని, ఇందులో ప్రిబ్యునల్స్ గత 15వ తేదీ నాటికి 35,700 డిక్లరేషన్లను పరిశీలించగా మొత్తం 9354 ఎకరాలు అధికంగా 26 వేల ఎకరాలు సెట్లు మిగులుగా తేలిందని అన్నారు.

మిగతా డిక్లరేషన్ల పరిశీలన త్వరగా పూర్తి కావడానికి అవసరమైన సిబ్బందిని నియమించాలని ఆయన చెప్పారు.

ప్రస్తుత జరిపే సందర్శనాలం తర్వాత మరింత అవసరమైన భూమి లభించేఅవకాశం కలదని శ్రీ నరసారెడ్డి సూచించారు.

రాష్ట్రంలో భూసంస్కరణల అమలు తీరును పరిశీలించడానికి అఖిలభారత కాంగ్రెస్ కమిటీ ప్రతినిధి శ్రీ ద్వివేది డిసెంబర్ 5న హైదరాబాద్‌కి రానున్నట్లు మంత్రి చెప్పారు. తోగట కేంద్ర వ్యవసాయ సంస్థలకు. పశుపాలకులకు అధికారులు కూడా ఇదేరకంగా పరిశీలిస్తారనికి వచ్చారు. వారు మరొకసారి ఇక్కడికి రావచ్చునని శ్రీ నరసారెడ్డి అన్నారు.

మరి 7 లక్షల మందికి ఇ.ఎస్.ఐ. సౌకర్యం

వేతన పరిమితి హెచ్చింపు ఉత్తర్వు నేటినుండి అమలు

న్యూఢిల్లీ, నవంబర్ 29 (యు.ఎన్.ఐ.)

ఉద్యోగుల ప్రయోజనాలకు పరిశ్రమలకు వచ్చే కార్మికులలో అదనంగా సుమారు ఏడు లక్షల మందికి రేపటినుండి ఈ బీమా పథకాల ప్రయోజనాలు చేకూరగలవని అధికార వర్గాలద్వారా తెలుస్తున్నది.

ప్రస్తుతం నెలవారీ వేతనం 500 రూపాయలకు మించని వారికి ఈ చట్టం వర్తిస్తున్నది. వేతన పరిమితిని అదనంగా రూపాయలనుండి వెయ్యి కి పెంచుతూ ప్రభుత్వం ఇప్పుడు నిర్ణయించింది. వేతనం 500 రూపాయలదాటి ఇంకా లోపు ప్రయోజనాలు పొందలేక పోయిన వారు రెండు లక్షల మంది కార్మికులు ఉండవచ్చు అని అధికారులన్నారు.

ప్రస్తుతం దేశవ్యాప్తంగా 3126 కేంద్రాలు సుమారు 4084700 మంది కార్మికులు, వారి కుటుంబీకులకు ఈ పథకాల ప్రయోజనాలు చేకూరుతున్నాయి.

వ్యాధిగ్రస్తులైన కార్మికులకు, వికలాంగులైన కార్మికులకు ఉద్యోగం లేనివారికి, గర్భిణీ స్త్రీలకు బీమాపథకాల క్రింద వైద్య సౌకర్యంతోపాటు ఆర్థిక సహాయం లభిస్తుంది.

కార్మికులు పరిశ్రమలలో ఉండగా ప్రమాదాలు జరిగి మరణించినవారు వారిపై ఆధారపడిన వారికి సహాయం లభిస్తుంది. అదేవిధంగా కార్మికులకు, వారి కుటుంబాలకు వారాసంబంధిత వైద్య సదుపాయం కూడా ఉంటుంది.

పోలీసుకాపలాలేకుండా ఉస్మానియా యూనివర్సిటీ సబ్జెక్టు పరీక్షలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 29

ఎనిమిదికేంద్రాలలో పోలీసుకాపలాలేకుండా పరీక్షలు జరిగాయని ప్రభుత్వం ఉస్మానియా యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతూ శ్రీ జనార్దన్‌రెడ్డి వెల్లడించారు.

ప్రభుత్వం ఇచ్చిన నివేదిక ప్రకారం ఈ పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు ఆయన చెప్పారు.

ఇప్పటికే ఉస్మానియా యూనివర్సిటీలో అమలుపరచడంవల్ల విశ్వవిద్యాలయానికి ఎంతగా ఉపయోగపడుతుందో అర్థమవుతుందని ఆయన అన్నారు.

ఈ విధంగా భారతదేశానికి కెనడా అందజేస్తున్న ఆహార సహాయం తిరిగి కొనసాగవచ్చు.

కెనడియన్ యూనివర్సిటీ వీరీ ఓవరీసీస్ సమావేశంలో పరీక్షలకు సహాయం గురించి వచ్చిన ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ జనార్దన్‌రెడ్డి పై విధంగా చెప్పారు.

సమీప భారతదేశం అణుసాధనాన్ని ప్రేల్చినందుకు కెనడా కొనసాగిస్తూ ఇండియాలో రెండు రియాక్టర్లు నిర్మించడానికి అవసరమైన భాగాలు అణుసహకారాన్ని ఎగుమతి నిలిపివేసింది. అయితే ఆహార సహాయం కొనసాగించింది.

ఉస్మానియా యూనివర్సిటీ ఉపాధ్యాయులు పెంపొందుతున్నదని ఉపాధ్యాయులు అందుకు అనుగుణంగా పోరవాసాను ధ్యాన్ని చూపాలని ఆయన అన్నారు.

యూనివర్సిటీ ఉపాధ్యాయులు విశ్వవిద్యాలయ గ్రాంట్లకమిషన్ వేతనాల స్కేళ్ళను తప్పనిసరిగా పొందగలరని ఆయన హామీ ఇచ్చారు. ఇందుకు సంబంధించి మహారాష్ట్రలో అమలులో ఉన్న విధానాన్ని రాష్ట్రప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆయన చెప్పారు.

ప్రభుత్వం మంత్రి గ్రాంటు అంతగానే ఉపాధ్యాయులకు కడుపునిండా, ఇంటి అద్దె అలవెన్సు బకాయిలు చెల్లింపగలమని హామీ ఇచ్చారు.

విశ్వవిద్యాలయ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు ప్రొఫెసర్ కె. కె. నాయర్ మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థులకు ఏర్పాటుచేయడంలో వైస్ ఛాన్సలర్‌కు అన్ని పూర్తి మద్దతు ఉంటగలదని హామీ ఇచ్చారు. సంఘ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె.యస్ ఉపాధ్యాయ సంఘం దన సమర్పణతేశారు.

కేమెండో
యువతరం సంచలన రాజకీయ వారపత్రిక
ఎడిటర్: వినుకొండ నాగరాజు
1976 జనవరి నుండి వారపత్రికగా ప్రచురణ కమింగోకు అప్పటికే తిరుగుల నమ్మదగిన నమ్మకాలు కావలెను.
ఆరుగంగుల ఆఫ్‌సెట్ ముఖచిత్రంతో 24 పేజీల పరిపూర్ణ దర్శనీయాంశాలతో క్రొత్త పరవడినీ క్రొత్త దుమారాన్నీ సాహసికంగా ప్రసరిస్తున్న "కమెండో" ప్రతి ప్రతి వెల: 0-50 పైసలు.
(సంవత్సరం చందా కేవలం 25 రూపాయలు. సంవత్సరానికి 1/8 తిప్పు వైజాలో ముద్రణకు ప్రారంభిక కనుబట్టి నిర్ణయం నుండి 1976 మే 5 ఉదయం)
కేమెండో
ఇ.ఎ.0-41, లాలీపహాడ్ రోడ్డు, హైదరాబాద్-500001
ఫోన్: 58406.

పంచాంగం

ఆదివారం-నవంబరు 30

స్వస్తిశ్రీ చాంద్రమాన రాక్షసనామసంవత్సర కార్తీక కృష్ణ ద్వాదశి మధ్యాహ్నం గం. 1-34 నిల వరకు తదుపరి త్రయోదశి చిత్త ఉదయం గం.11-25 నిలవరకు తర్వాత స్వాతి వర్జ్యం సాయంత్రం గం. 6-34 నిల నుండి గం. 8-02 నిల వరకు.

ఉదయ మధ్యాహ్నములు ఏ కార్య ప్రయత్నములకూ శుభము కాదు.

ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములు గృహప్రవేశయందు మాధ్యులు శుభ ఫలితముల నీయగలవు.

సాయంకాలము వ్యాపారపు ఒప్పందములకూ, గృహప్రవేశయందు మాధ్యులకూ మహారంగ సభలకూ శుభము.

వ్యాపారరంగం:-వెండిబంగారములు. స్టాకులు. షేర్లు యధాతథముగా నుండును. మానెలు, నూనెగింజలు, దర తగ్గును. వ్రత్తి, జనవరి, దర హెచ్చును.

ఆంధ్రభూమి

ఆదివారం, నవంబర్ 30

తమిళనాడులో సంస్థా కాంగ్రెస్

తమిళనాడు సంస్థా కాంగ్రెస్ రెండుగా చీలిపోయింది:- అధికార కాంగ్రెస్ లో విలీనానికి అనుకూలురు ఒక ముఠా:-ప్రతికూలురు మరొక ముఠా:- విలీన వాదులదే పైచేయి:-కామరాజ్ మరణం నాటినుండి అక్కడి సంస్థా కాంగ్రెస్ లో ప్రారంభమైన కీచులాటలు పరాకాష్ఠనందుకున్నాయి:-పార్టీ కార్యవర్గం ఇటీవల సమావేశమై పి.సి.సి సర్వ సభ్య సమావేశాన్ని జరూరుగా జరపాలని తీర్మానించినది:- అదిపార్టీ అధ్యక్షుడు శ్రీ పి. రామచంద్రన్ గారికి ఒక సూటి సవాలు:- కార్యవర్గంలోని 27 మంది సభ్యులలోనూ 16 మంది తీర్మానానికి అనుకూలంగా వోటుచేసారు. వాళ్ళందరూ విలీనవాదులు. వెను వెంటనే శ్రీ రామచంద్రన్ కార్యవర్గాన్ని పునర్నిర్మించి తన ప్రత్యర్థులందరికీ అందులో చోటు ఉద్వాసన చెప్పారట:- విలీన సమస్యను నిర్ణయించే అధికారం రాష్ట్రపార్టీకి లేదన్నారు:-సంస్థాకాంగ్రెస్ అఖిల భారతపార్టీ కనుక రాష్ట్ర విభాగం ఏం చెయ్యాలో జాతీయస్థాయిలో పార్టీ అధిష్ఠానవర్గం నిర్ణయించాలన్నారు:-అంతేకాక పార్టీ కార్యకర్తల అభిప్రాయాన్ని అన్ని జిల్లాలోనూ సమగ్రంగా సేకరించాలన్నారు:- అనగా ఇంతటితో చీలిక సంపూర్ణమైనదన్న మాట.

ఆయన పట్టుబడుతున్న అభిప్రాయ సేకరణ అనేది కేవలం సాకు:- సంస్థా కాంగ్రెస్‌ను అధికార కాంగ్రెస్ లో విలీనం చెయ్యడానికి ఆయనపూర్తివ్యతిరేకి. తాను నమ్మిన విశ్వాసాలను పాటించడానికి శ్రీ రామచంద్రన్ గారికి పూర్తిహక్కు ఉన్నది:- కాని ఒక్కటి చిక్కు వస్తున్నది:-పార్టీలో అధ్యక్షులు ఆయన నాయకత్వాన్ని వ్యతిరేకిస్తున్నారు:- పార్టీ యంత్రాంగం మీద ఆయనకు బాగా అజమాయిషీ లేకుండా పోయినది. ప్రస్తుతానికి పార్టీ నిబంధనలన్నీ నియమావళినీ ఆధారం చేసుకొని మెజారిటీ వర్గాన్ని వ్యతిరేకిస్తున్నారు:- అవన్నీ నిరర్థకమైన చిట్కాలు:- పార్టీలోని తక్కిన పెద్ద నాయకులు—శ్రీ చల్లపాండ్యన్, శ్రీ పి. కక్కన్ ఇత్యాదులు—తక్షణం అధికార కాంగ్రెస్ లో చేరిపోవాలని పట్టుపడుతున్నారు. అంతేకాక తమిళనాడుమాజీ ముఖ్యమంత్రి శ్రీ యం.భక్తవత్సలం ఒక ప్రకటన చేస్తూ తమిళనాడులో ఉభయ కాంగ్రెస్ పార్టీల విలీనానికే అవరోధంగా కొన్ని తెరవెనుక శక్తులు పనిచేస్తున్నాయనీ, కొన్ని విదేశాల ప్రమేయంకూడా ఉన్నదనీ ఆరోపించారు.

అలాంటి ఆరోపణల నిజానిజాలటుంచి, ఒకటిమాత్రం యదార్థం:- కామరాజ్ మరణానంతరం తమిళనాడు సంస్థా కాంగ్రెస్ అనైక మత్యంతో ఎక్కడి కక్కడ చీలిపోతున్నది:- నాథుడు లేని సంసారంగా తయారైంది:- శ్రీకామరాజ్ జీవించిఉంటే విలీనానికి అంగీకరించి ఉండేవారా? అనే ఊహాగానం నేను వ్యర్థం:- ఏతే ఆయన చివరి రోజులలో అలాంటి ప్రయత్నాలు కొన్ని జరిగాయి:- తమిళనాడు రాజకీయ పరిస్థితి గురించి శ్రీమతి ఇందిరాగాంధీ గారితో చర్చలు జరపాలని ఆయన సన్నాహం చేసుకుంటుండగానే మరణించారు. ఆయన మరణానంతరం ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీగారు ఒక ప్రకటన చేస్తూ కామరాజ్ అనుయాయులు ఆయన ఆదర్శాలనునిజంగా పాటించాలంటే వాళ్ళు కాంగ్రెస్ లో చేరడం యుక్తమన్నారు:- ఆ వెనువెంటనే సంస్థా కాంగ్రెస్ లో సంరంభం ప్రారంభమై విలీన వాదుల సంఖ్య పెరగ కొచ్చినది:- వేరే పరిస్థితుల ప్రోద్బలం కూడా అనుకూలించినది:- తమిళనాడుశాసనసభ 'బర్మ్' కొద్ది మాసాలలో ముగియనున్నది:- గడువు అనంతరం ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయో కాని రాష్ట్రంలో పార్టీలన్నీ ఇప్పటినుండే సన్నాహాలు చేసుకుంటున్నాయి. తమిళనాడు సంస్థాకాంగ్రెస్ పుంజుకొంటుందని ఎన్న తగిన ఆస్తి పాస్తులున్నాయని వినికిడి:- ప్రస్తుతం దానికి దక్షతగల నాయకుడు మాత్రం కరువైనాడు:- దాని అధ్యక్షుడు శ్రీ రామచంద్రన్ ఎంత తంటాలుపడినా నాయకత్వాన్ని పటిష్ఠం చేసుకోలేకపోతున్నారు:- కామరాజ్ జీవించి ఉన్నప్పటిపరిస్థితులు వేరు:- ఇవాళపటం మారిపోయింది:-సంస్థాకాంగ్రెస్ లో ఒక ముఠావారు అధికార కాంగ్రెస్ లో లీనంకావాలనుకుంటుంటే మరొక చిన్న ముఠావారు డి.ఎం.కె.లో చేరడానికి ఆలోచిస్తున్నారు. పార్టీ ఇలా తునాతునకలైతే చివరకు మిగిలే దేమిటి? రామచంద్రన్ గారు ఆలోచించాలి.

తమిళనాడు రాజకీయాలు ప్రస్తుతం ఒక సున్నితఘట్టంలోకి వచ్చాయి:-డి.ఎం.కె.కి 1971 లో ఉన్న బలం, పలుకుబడి ఈ నాడు లేవు:- అందులోంచి విడిపోయిన కొందరు అన్నా డి.ఎం.కె.స్థాపించారు. మున్ముందుజరిగే ఎన్నికలలో వెనుకటివలె కాంగ్రెస్ డి.ఎం.కె.కు పొత్తు కుదరడం అసాధ్యం:- ప్రస్తుతం మార్క్సిస్టు కమ్యూనిస్టులు డి.ఎం.కె.తో మంతనాలాడుతున్నారు:- కామరాజ్ రోజులలో ఇలు డి.ఎం.కె.కు అటు కాంగ్రెస్ కుమధ్య ఒక మూడవ శక్తిగా సంస్థా కాంగ్రెస్ పనిచేసేది:-ఇవాళ కొత్త పరిణామాలు వచ్చిపడ్డాయి కనుక సంస్థా కాంగ్రెస్ భవితవ్యం తుడిచిపెట్టుకుపోయింది:- ఆ పార్టీ వాళ్ళు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీగారి సలహా పాటించి వెంటనే కాంగ్రెస్ లో చేరడం మంచిది.

సమగ్రాభివృద్ధి పథంలో దేశం ముందడుగు

రిజర్వుబ్యాంక్ గవర్నర్ వివరణ

న్యూఢిల్లీ, నవంబర్ 29 (పిటిఐ)

ఎగుమతుల ప్రోత్సాహకం అమలులో అనుదినం ఉత్పన్నమయ్యే సమస్యల పరిష్కారానికి రిజర్వు బ్యాంకు ఒక స్థాయీ సంఘాన్ని నియమించిందని బ్యాంక్ గవర్నర్ శ్రీ కె. ఆర్. పురీ నేడు ఇంజనీరింగ్ పరిశ్రమల ఎగుమతి మండలి ప్రాంతీయ సమావేశంలో చెప్పారు.

ఎగుమతులను ప్రోత్సహించడానికై ప్రభుత్వం ఇటీవల గైకొన్న చర్యలను ఆయన వివరించారు.

ద్రవ్యోల్బణం నివారణకు కొన్ని పటిష్టమైన చర్యలు గైకొన్నందువల్ల, ధరల పోకడలో నిలకడ సాధించినందువల్ల విద్యుచ్ఛక్తి సరఫరాలో రవాణా సౌకర్యాలలోగల అవరోధాలను తొలగించినందువల్ల ముడిపదార్థాల సరఫరా పెంచినందువల్ల పారిశ్రామికోత్పత్తి పెరిగినందువల్ల దేశంలో ఆర్థిక వ్యవస్థ మెరుగైపుగా గమన పథంలో చెప్పుకోదగిన ప్రగతి సాధించాడని ఆయన చెప్పారు.

ఎగుమతుల విధానం స్థిరంగా కొనసాగాలంటే ధరలు నిలకడగా ఉండడం అవసరమని శ్రీ పురీ అన్నారు.

ఉత్పత్తిపెంచడం సమాజంలోని బలహీనవర్గాలను ఈ కృషిలోపాల్గొనేట్టుచేయడం ఈ లక్ష్యాలసాధనకై సూతనోత్సాహంతో క్రమశిక్షణాయుతమైనకృషి ప్రారంభమైనదని ఆయన అన్నారు.

జాతిప్రజల ఆర్థికస్థితిని పెంచుగల పర్యవసానాలకై హత్తర కార్యక్రమాలను రూపొందించి అమలు జరుపడానికి అవసరమైన పథక సంకల్పాన్ని సూతనోత్సాహాన్నీ, కర్తవ్యదీక్షనూ, సృజనాత్మకమైన చైతన్యాన్నీ ప్రచారం 20 అంశాల కార్యక్రమం మన దేశంలో రేకెత్తించిందనీ, సదాశయమైన ఈ ఆర్థికవాతావరణాన్నిబట్టి ఇంజనీరింగ్ యంత్రాల ఎగుమతి పెంచడానికి గల అవకాశాలను పునఃపరిశీలించుకోవాలనీ ఆయన అన్నారు.

ఎగుమతులను ప్రోత్సహించడానికై ప్రభుత్వం గైకొంటున్న చర్యలనుఆలంగా రిజర్వుబ్యాంకు దేశంలోనిఇతరబ్యాంకులు పెట్టు చర్యలుగైకొంటున్నాయనిఆయన చెప్పారు.

మరో రాస్కాన్ ఉపగ్రహ ప్రయోగం

హాస్టన్, నవంబర్ 29 (యు. ఎస్. ఐ.)

అంతరిక్షంలో పరిశోధనలు కొనసాగించడం కోసం మరొక కృత్రిమ ఉపగ్రహం కాస్మస్ 789ను సోవియట్ రష్యా నిన్న ప్రయోగించిందని టాస్ వార్తా సంస్థ ప్రకటించింది.

శ్రీకాకుళంలో వచ్చే ఏడాది నుండి పి. జి. కేంద్రం

ముఖ్యమంత్రి ప్రకటన

(ఆంధ్రభూమి విలేకరి)

శ్రీకాకుళం, నవంబర్ 29

శ్రీకాకుళం పోస్టుగ్రాడ్యుయేట్ కేంద్రం వచ్చే విద్యాసంవత్సరంనుండివచ్చేటట్టుచేయడం ప్రారంభిస్తుందని ముఖ్యమంత్రి శ్రీజలగం వెంగళరావు ప్రకటించారు.

నిన్న ఇక్కడ ప్రభుత్వ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులనుద్దేశించి ప్రసంగిస్తూ ఆయన పై విషయాన్ని వెల్లడించారు. క్రమశిక్షణ విద్యార్థులకుఎంతో అవసరమైనదని ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో వ్యవహరించాలని ఆయన ఉద్బోధించారు. అత్యవసరపరిస్థితి అనంతరం వివిధ రంగాలలో గణనీయమైన ప్రగతిని సాధించామని ముఖ్యమంత్రి అన్నారు.

కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ డి. రామకృష్ణారావు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి పత్రం సమర్పించారు. విద్యార్థి సంఘం తరపున రెండువేల రూపాయల విరాళాన్ని ప్రధాని సహాయనిధికి అందజేశారు. ఎన్. సి. సి దళాల గౌరవ వందనాన్ని కూడా శ్రీ వెంగళరావు స్వీకరించారు. విద్యార్థి సంఘం నాయకుడు శ్రీ ఎ.వి. సుబ్రహ్మణ్యం వందన సమర్పణ చేశారు.

బ్యాంకుల సేవకు ప్రశంస

బాపూజీ కళామందిర్‌లో ఏర్పాటైన ఒక సభలో శ్రీ వెంగళరావు ప్రసంగిస్తూ బలహీనవర్గాలవారికి బ్యాంకులు పరపతి సౌకర్యాలను కలిగిస్తున్నందుకు హర్షం వెలిబుచ్చారు. రుణగ్రహీత రైతులకు వివిధ బ్యాంకులు అందజేసిన రుణాలను ఆయన కలెక్టర్‌కు అందజేశారు. ఈ సభకు మంత్రి శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు అధ్యక్షత వహించారు.

మహిళల పారిశ్రామిక వాడకు శంకుస్థాపన

మహిళలకోసం ఉద్దేశించిన ఒక చిన్న తరహా పారిశ్రామికవాడకు కూడా ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా స్వాతంత్ర్యం లేక పోవడమే మహిళల వెనుకబడినతనానికి కారణమని అన్నారు. రైతుమిల్లర్లు వసూలుచేసినవలపరిమాపాయల విరాళాన్ని మహిళా కళాశాల భవన నిర్మాణానికి అందజేయనున్నట్టు ఆయన చెప్పారు.

నీటి పారుదలశాఖ మంత్రి శ్రీ కృష్ణమూర్తి నాయుడు మహిళలు పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలనికోరారు. శ్రీ సంక్షేమశాఖమంత్రి శ్రీమతి ఎం. లక్ష్మీదేవి ప్రసంగిస్తూ స్త్రీలు తమ స్వశక్తితో జీవించాలని ఉద్బోధించారు. కోస్తాఆంధ్ర ప్రణాళిక మండలి చైర్మన్ శ్రీమతి వి. జయప్రద మాట్లాడుతూ శాసన సంబంధమైన చర్యలతోపాటు మానసికంగా కూడా మహిళల అభివృద్ధికి కృషి జరగాలని అన్నారు. కలెక్టర్ శ్రీ ముని వెంకటప్ప, శ్రీ గోవిందయ్య, శ్రీ వి.ఎస్. రావు, శ్రీ కృష్ణ తంత్రరావు ప్రభృతులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రభుత్వానికి బర్మాషెల్ సిబ్బంది వాగ్దానం

న్యూఢిల్లీ, నవంబర్ 29 (పి.టి.ఐ.)

బర్మాషెల్ స్వాధీనం పూర్తిగా విజయవంతమయేట్టు ప్రభుత్వానికి తోడ్పడతామని కంపెనీ ఉద్యోగులు నిన్న వాగ్దానం చేశారు.

ఈ కంపెనీ వాటాలన్నిటినీ ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నట్టు మొన్న ప్రకటించారు.

ఈ కంపెనీ స్వాధీనం విషయమై విజయవంతంగా చర్చలు జరిపినందుకు పెట్రోలియం మంత్రి శ్రీ కె. డి. మాలవీయను పెట్రోలియం కార్మికుల జాతీయ సమాఖ్య అధ్యక్షుడు శ్రీ రాజా మలకర్ నిన్న ఒక ప్రకటనలో అభినందించారు.

ప్రాంతీయ సైన్యంలో నియామకాలు

హైదరాబాదు, నవంబర్ 29

125 వ ఇన్‌ఫాంట్రీ బటాలియన్ (టి. ఎ.) లో 60 మంది పురుషులు తక్కువ బడినారు. ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల వ్యక్తులు 1975 డిసెంబరు 1వ తేదీ నుండి 15 వ తేదీ వరకు సికింద్రాబాదు, పాత రేస్‌కోర్సు మైదానంలోని 125వ ఇన్‌ఫాంట్రీ బటాలియన్ (టి. ఎ.) లును సంప్రదింపవచ్చు.

నియామకానికి కనీస అవసరాలు వయస్సు- 18 నుండి 35 సంవత్సరాలు (విద్య) 5 వ తరగతి ఎత్తు 160 సి. యం. యస్. ఛాతి 76:81 సి. యం. యస్.

తిరిగి విధుల నిర్వహణకు పోర్చుగల్ ప్రభుత్వసంసిద్ధత

లిస్బన్, నవంబర్ 29 (ఎ.ఎస్.పి)

పోర్చుగల్ ప్రభుత్వం తిరిగి తన విధులను నిర్వర్తించడానికి నేడు సంసిద్ధత ప్రకటించింది. విధుల నిర్వహణలో నాయుదనలాలు తనతోకలసిరాదటంలేదన్న నెపంతో గతవారం పోర్చుగల్‌లోప్రధాని అజెవీడో మంత్రివర్గం తన కార్యకలాపాలను నిలిపివేసినది.

సైన్యంలో సాధారణ పరిస్థితి నెలకొన్నందువల్ల తిరిగి తన విధులను నిర్వర్తించడానికి పోర్చుగల్ మంత్రివర్గం నిర్ణయించిందని ప్రధాని తోస్సిసిహ్ హైలోడి అజెవీడో నిన్న టెలివిజన్‌లో ప్రసంగిస్తూ చెప్పారు.

వామపక్ష అనుకూల సైనికవర్గం తిరుగుబాటు ప్రయత్నాన్ని అణచివేసినప్పుడు ప్రకటించిన అత్యవసరపరిస్థితిని కూడా త్వరలోనే ఎత్తివేస్తామని ఆయన చెప్పారు.

కార్వాల్హో రాజీనామాకు విప్లవమండలి ఆమోదం

సైనిక సిబ్బంది ప్రధానాధికారి జనరల్ కార్వాల్హో నియామే, నిన్నరద్దయిన కోపకున్ భద్రతా దళం ప్రధానాధికారి జనరల్ ఒలేలో సరావియా డి కార్వాల్హో రాజీనామాను పాలక విప్లవ మండలి నేడు ఆమోదించింది. లెఫ్టినెంట్ కర్నల్ రమాల్హో ఎన్నను ప్రస్తుతం సైనిక సిబ్బంది ప్రధానాధికారిగానియమించారు. అయనను జనరల్‌గా ప్రమోట్ చేశారు.

కమ్యూనిస్టులు, కమ్యూనిస్టులతో సంబంధంగల జర్నలిస్టులు నడుపుతున్న మొత్తం ఎనిమిది వార్తాపత్రికలను తాత్కాలికంగా మూసివేస్తూ పోర్చుగల్ సైనిక ప్రభుత్వం నిన్న ఉత్తర్వు జారీచేసింది.

సమితి శాంతిసేన ఉనికి వ్యవధి పొడిగింపుపైచర్చలు

ఐక్యరాజ్యసమితి, నవంబరు 29 (రాయిటర్)

గోలన్ గుట్టల ప్రాంతంలో సమితి శాంతిసేనలఉనికికాలాన్ని పొడిగింపుదానికి సిరియాను నమ్మతమైన పద్ధతిని భద్రతా సమితి ఇంతవరకు రూపొందించలేక పోయింది.

శాంతిసేనల ఉనికి కాలాన్ని పొడిగించడానికి అధికారమిస్తూ ఆమోదించ వలసిన తీర్మానం ముసాయిదాపై ఇంత వరకు ఏకాభిప్రాయం కుదరలేదు, భద్రతాసమితి ఇప్పటివరకు మూడుసార్లు సమావేశమై ఈ విషయం చర్చించింది.

ఇజ్రేల్ సేనలు, సిరియాసేనల మధ్య పోరాటవిరమణ రేఖ అజమాయషీకై నియమించిన సమితి సేన ఉనికి కాలపరిమితి ఆది వారం అర్ధరాత్రివేళ పూర్తవుతుంది. ఈలోగా పరోక్ష తీర్మానం ఆమోదించవని పక్షంలో ఈ సేనల ఉనికికి చట్టసంబంధమైన హక్కు, ప్రతిపత్తి ఉండదు.

మరి అరు నెలల పొడిగింపునకు సిరియా నమ్మతిస్తుందని సమితి సెక్రెటరీ జనరల్ కుర్ట్ వాల్హేమ్ భద్రతాసమితి సమావేశంలో తెలియజేశాడు. ఈ గడువు ముగిసేలోగా గడువు పొడిగింపు తీర్మానంపై ఏకాభిప్రాయం కుదుర తుందనుకోవడానికి ఆధారం దొరకలేదని వ్యక్తం చేశాయి.

క్రీడా భూమి

సంతోష్ ట్రాఫీ ఫుట్‌బాల్ పోటీకి రాష్ట్ర జట్టు

హైదరాబాద్, నవంబర్ 29 (పి.టి.ఐ)

కాలికట్ (కేరళ)లో డిసెంబర్ 10వ తేదీన ప్రారంభమయే సంతోష్‌ట్రాఫీ జాతీయ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఆంధ్రప్రదేశ్ జట్టును ఎన్నుకున్నారు. ఈ జట్టులో మొత్తం 25మంది క్రీడాకారులున్నారు.

1975 అక్టోబర్ 18వతేదీనుండి రాష్ట్ర ఫుట్‌బాల్‌అసోసియేషన్ ఈక్రీడాకారులకు శిక్షణ ఇచ్చేందుకు ఆటలు నిర్వహిస్తోంది

* * *

నేషనల్ లాన్ టెన్నిస్ టైటిల్ గోర్మన కైవసం

న్యూఢిల్లీ, నవంబర్ 29 (యుఎన్ఐ)

నేషనల్ లాన్‌టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలలో నేడు ఇక్కడ మెన్స్‌సింగిల్స్ టైటిల్‌ను అమెరికాకు చెందిన టామ్ గోర్మన్ (సెకండ్ సీడ్) గెలుచుకొన్నాడు. టాప్‌సీడ్ విజయ్ అమృతరాజ్‌ను గోర్మన్ 4-6, 6-4, 6-4 స్కోరుతో ఓడించాడు.

* * *

రైల్వేజట్టురు అంతర్రాష్ట్ర టెన్నిస్ చాంపియన్‌షిప్

న్యూఢిల్లీ, నవంబర్ 29 (పి.టి.ఐ)

అంతర్రాష్ట్ర టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలో రైల్వే జట్టు నేడు పశ్చిమ బెంగాల్‌జట్టును 4-1 స్కోరుతో ఓడించి టైటిల్ గెలుచుకుంది. ఇక్కడి వెల్స్‌లీపార్క్ క్లబ్‌లో ఈపోటీలు నిన్న ముగిశాయి.

జూనియర్ వాలీబాల్ పోటీలో ఆంధ్రజట్టు క్వార్టర్ ఫైనల్స్‌కు చేరిక

విజయవాడ, నవంబర్ 29 (పి.టి.ఐ)

విజయవాడలోని మున్సిపల్ స్టేడియంలో జరుగుతున్న రెండవ అఖిలభారత జూనియర్ నేషనల్ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, బీహార్, పశ్చిమ బెంగాల్, కర్నాటక, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, చండీగఢ్ జట్లు నిన్న క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నాయి.

గ్రూప్ 'ఏ' లో ఆంధ్రప్రదేశ్ జట్టు నిన్న అస్సాం జట్టును 15/1, 15/2 స్కోరుతో ఓడించింది.

బాలికల పోటీల్లో ఆంధ్ర, మహారాష్ట్ర పశ్చిమ బెంగాల్ జట్లు సెమీఫైనల్స్‌కు చేరుకున్నాయి. నిన్న ఉదయం బాలికల పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టు ఢిల్లీ జట్టును 15/4, 15/2 స్కోర్లతో ఓడించింది. సాయంత్రం పోటీల్లో అస్సాం జట్టును 15/1, 15/0 స్కోర్లతో ఓడించింది.

కుల, మత వివక్షత లేకుండా పేదలందరికీ ఇళ్ల స్థలాలు

ముఖ్యమంత్రి ప్రకటన

విశాఖపట్నం, నవంబర్ 29 (యుఎన్ఐ)

కుల, మత వివక్షత లేకుండా రాష్ట్రంలోని పేదలందరికీ ఇళ్ల స్థలాలు పంపిణీ చేయడానికి ప్రభుత్వం యోచిస్తున్నదని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు ప్రకటించారు.

విశాఖపట్నం జిల్లాపరిషత్ వర్షపళ్ళ సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ ఈ కార్యక్రమాన్ని వచ్చే సంవత్సరం నుండి ప్రారంభించడమన్నట్టు వెల్లడించారు. ఈ పథకంమేరకుప్రతిఒక్క పేదవ్యక్తికీకనీసం, గజాల నివేశనస్థలాన్ని మంజూరుచేయటం జరగగలదని శ్రీ వెంగళరావు వివరించారు.

అవిచ్ఛిన్న పరకాలు. సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడానికి అధికారులు శ్రద్ధవహించాలని, వీటిని సత్వరంఅమలు జరపడానికి అవసరమయితే నిబంధనలు కూడా సవరించవచ్చునని ముఖ్యమంత్రి అధికారులకు సలహా ఇచ్చారు. రానున్న మూడు నాలుగేళ్ళలో ప్రతివ్యక్తికీ ఇళ్ళ స్థలాలు కేటాయించడం ప్రభుత్వ ఉద్దేశ్యమని ఆయన అన్నారు.

ఇరవై అంశాల ఆర్థిక కార్యక్రమం అమలు చేయడానికి ప్రభుత్వంకృతనిశ్చయంతో ఉన్నదని ప్రజలు, ప్రభుత్వాధికారులు ఉత్కృష్టతలో ప్రభుత్వానికిఅండగా నిలవాలని శ్రీ వెంగళరావు ఉద్బోధించారు. అధికారులు తమవద్దకువచ్చే విధవ పేద రైతులపట్లమర్యాదతో వ్యవహరించి వారికి న్యాయం అందజేయాలని ఆయన హితవు చెప్పారు.

పేదవర్గాల ప్రజలకు న్యాయంచేకూర్చడానికి కృషిచేసే ప్రభుత్వాధికారులకు ప్రభుత్వం సహకారం ఎల్లవ్పుడు ఉండగలదని ఆయన హామీ ఇచ్చారు.

పంచాయతీరాజ్ సంస్థలు రాష్ట్ర ప్రగతికి. ప్రజల సంక్షేమానికి నిర్మాణాత్మకంగా కృషిచేసి ప్రజల విశ్వాసాన్ని చూరగొనాలని ముఖ్యమంత్రి పంచాయతీరాజ్ సంస్థలకు ఉద్బోధించారు.

ముఠా రాజకీయాలతో కాలం వృథా చేయవద్దని కాంగ్రెస్‌వాదులకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ముఠాతత్వంతో మెసిలేవారు పదవులో ఎంతోకాలం మనలేరనిఆయననొక్కి చెప్పారు. హరిజనులకు ఇతర బలహీన వర్గాల ప్రజలకు ఇళ్ళ స్థలాల పంపిణీలో ఎట్టి అన్యాయమూ జరగరాదని ఆయన చెప్పారు. ఇందునిమిత్తం ఇంతవరకూ ఏడున్నరకోట్ల వ్యయం జరిగినట్టు ఈ ఏడాది గడిచేనాటికి బలహీనవర్గాలకు ఇళ్ళస్థలాల పంపిణీ క్రింద మొత్తం పదికోట్లు ఖర్చుచేయనున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు. పంచాయతీరాజ్ దినోత్సవాల సందర్భంగానవంబరు ఒకటినుండి 19 రోజులపాటు జరిగిన కార్యక్రమంలో అట్టడుగువర్గాల అభ్యున్నతికి సంబంధించి పనులు అనేకం జరిగినట్టు ఆయన తెలియజేశారు. ఇందు నిమిత్తం ద్యాంపులుకూడా ఇతోధికమైన సహాయాన్ని అందించాయని పెద్దమొత్తాలలో రుణాలు సమకూర్చాయని ఆయన చెప్పారు. ప్రధాని ఇరవై సూత్రాల ఆర్థిక కార్యక్రమాన్ని ఉత్సాహంతో సమర్థవంతంగా అమలుపరచాలని శ్రీ వెంగళరావు ఉద్బోధించారు.

నల్లకు జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ సాగి సీతారామరాజు అధ్యక్షత వహించారు. బలహీనవర్గాల అభ్యున్నతి కృషినిమిత్తం ప్రతి పంచాయతీ సమితికి మూడు లేక నాలుగేసి లక్షల రూపాయలు ఇవ్వాలని ఆయన కోరారు. ప్రతి తాలూకాలో రెండు లేక మూడు పరిశ్రమలను నెలకొల్పాలని సూచించారు. పందొమ్మిది రోజుల నవంబరు ఉత్సవాలలో జిల్లాలో అమలు పరిచిన కార్యక్రమాల గురించి కలెక్టరు శ్రీ జయ భారతరెడ్డి వివరించారు పంచాయతీరాజ్ శాఖమంత్రి శ్రీ లుకలాపు లక్ష్మణదాసుకూడాప్రసంగించారు.కాంగ్రెస్ లెజిస్లేటర్ పార్టీఉపనాయకుడు శ్రీ అప్పుడు కార్ల మాడా మాట్లాడారు. దేవాదాయ ధర్మాదాయమంత్రి శ్రీ సాగి సూర్యనారాయణరాజు, మహిళా సంక్షేమశాఖ మంత్రి శ్రీమతి ఎం. లక్ష్మీదేవి, ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ శ్రీ ఎస్. ఆర్. అప్పారావు సభలో పాల్గొన్నారు.

టెలిఫోన్ పరిశ్రమ అభివృద్ధికి 22 కోట్ల డాలర్ల రుణం

ప్రపంచ బ్యాంక్‌తో చర్చలు జరుపుతున్నట్లు వెల్లడి

న్యూఢిల్లీ, నవంబర్ 29 (పి.టి.ఐ)

దేశంలో టెలికమ్యూనికేషన్ల అభివృద్ధికి అదనంగా 22 కోట్ల డాలర్ల రుణం కోసం ప్రపంచ బ్యాంక్‌తో సంప్రదింపులు జరుపుతున్నామని, కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి డాక్టర్ శంకర్‌దయాళ్ శర్మ చెప్పారు.

కేంద్ర తంతి తపాలా శాఖ సలహా మండలి 12 వ సమావేశంలో ఆయన నేడిక్కడ మాట్లాడుతూ ఇందులో సగం మొత్తం పరకు టెలిఫోన్ పరిశ్రమకు హిందూస్థాన్ టెలిప్రింటర్ల పరిశ్రమకు వినియోగించడం జరుగుతుందని చెప్పారు

ఈ రుణం విషయమై చర్చించడానికి ప్రపంచ బ్యాంక్ నిపుణులు ప్రస్తుతం దేశంలో ఉన్నారు.

బెంగుళూరులోని టెలిఫోన్ల పరిశ్రమ ఈ ఏడు 40 లక్షల విలువగల పరికరాలను ఎగుమతి చేయనున్నదని, సురినామ్, శ్రీ లంక నుండి మరొక కోటిన్నర రూపాయల మేర ఆర్డర్లు లభించాయని శ్రీ శర్మ చెప్పారు.

కొత్తగా ఫోను కనెక్షన్ల కోసం ఎదురుచూస్తున్న వారి గురించి ఆయన ప్రస్తావిస్తూ, గత సెప్టెంబర్ మాసాంతంవరకు దరఖాస్తు చేసిన వారందరికీ వచ్చే మార్చిలోగా కనెక్షన్లు ఇవ్వాలన్న ఉద్దేశం కలదని అన్నారు. అయితే, బొంబాయి, ఢిల్లీ కలకత్తా, అహమదాబాద్, బెంగుళూరు వంటి పెద్ద నగరాలలో ఇది సాధ్యం కాదని ఆయన అన్నారు.

ఉపగ్రహ టి.వి పథకం క్రింద పోస్టుకోసం దరఖాస్తు చేసిన వారికి ఇకముందు ఏడాది దాటకుండా కనెక్షన్లు ఇవ్వగలగడానికి తాము కృషిచేస్తున్నట్లు శ్రీ శర్మ పేర్కొన్నారు.

ఆకాశవాణి

సోమవారం 1-12-1975

శక 1897 మార్గశీర్ష 6

హైదరాబాద్ -ఎ

ప్రసారము - 1

ఉ॥ 6-00 వందేమాతరం 6-02 మంగళధ్వని. కార్యక్రమ వివరణ 6-10 భక్తి రంజని 6-40 సూక్తి ముక్తావళి 6-45 పాలం పనులు 6-55 మంత్ర సమ్మేళనం 7-15 సంస్కృత పరిచయం 7-30 చిత్రసీమ 7-45 సంగీత సుధ 8-20 పద్మతోరణం 8-25 కర్ణాటక సంగీతం 9-10 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

ప్రసారము - 2

మ॥ 11-45 ఉన్నత పాఠశాలలకు 12-05 కర్ణాటక సంగీతం 12-20 హిందీ పాఠం 12-40 కార్మికుల కార్యక్రమం 1-10 చిత్రసీమ 1-20 పాడి-పంట వాతావరణ సూచన 1-30 కర్ణాటక సంగీతం 2-30 ప్రసార సమాప్తి.

ప్రసారము - 3

సా॥ 5-30 కాకుమాని పుష్పావతీదేవి: గానం 6-25 స్థానిక ప్రకటనలు 6-30 గ్రామలక్ష్మి 6-55 మాటా-మంతి 7-15 ఇట్లా-వాకిలి 7-45 చిత్రసీమ 8-00 కర్ణాటక సంగీతం 9-15 సమైక్య భారతి 9-30 లలిత సంగీతం 9-45 రసమయి (విజయవాడ నుండి) 10-00 రంగనాయకి రాజగోపాలన్: వీణ 11-00 ఎమ్. ఎస్. బాలసుబ్రహ్మణ్యశర్మ: గానం 12-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - బి

ప్రసారము - 1

ఉ॥ 6-30 వందేమాతరం. మంగళధ్వని. కార్యక్రమ వివరణ 6-40 శుభోదయం అల్లాతేరేనామ్ 9-00 జ్యోతిస్ భట్టాచార్య: సర్కోడ్ 9-30 ప్రసార సమాప్తి.

ప్రసారము - 2

మ॥ 1-45 వాద్య సంగీత 2-00 శాస్త్రీయ

ఆంధ్రభూమి వివిధ వార్తా సంచిక

ఆదివారం 30-11-1975

తెలంగాణాలో స్థానిక సంస్థల చరిత్ర

1928 ఫస్లీ (189) లో విడుదలైన దస్తూర్ ఉల్ అమల్ (నియమావళి) ప్రకారం తెలంగాణా లోని తాల్వా (జాగీరు, సర్వేజాను ప్రాంతాలు కాని ప్రభుత్వ భూములు) ప్రాంతాలలో వసూలైన శిస్తులో రూపాయికి అణా చొప్పున లోకల్ ఫండుకు జమలాయించవలసిందిగా నిర్దేశించ బడింది. లోకల్ సెస్సులో వసూలైన మొత్తంలో ప్రతి అణాలో (7) పాయాలు పబ్లిక్ వర్క్సు పనులకు, (3) పాయాలు విద్యకు, (2) పాయాలు ఆరోగ్యానికి ఖర్చు పెట్టేవారు (అణాకు పంద్రెండు పాయాలు) ఈ చట్టాన్ననుసరించి ప్రతిజిల్లాకొక జిల్లా బోర్డు, ప్రతి తాలూకా కొక తాలూకా బోర్డు లేర్పడ్డాయి. ఈ బోర్డు సభ్యుల్లో సగం మంది అధికారులే ఉండేవారు. మిగతా సగం మందిని ప్రభుత్వం నామినేటు చేసేది. జిల్లా బోర్డుకు దువ్వాలాల్గుడా, (డిప్యూటీ కలెక్టరు) తాలూకా బోర్డుకు తహశీల్దారు అధ్యక్షులుగా ఉండేవారు. ఈ బోర్డులు ఆయా సూబేదార్ల (రెవిన్యూ డివిజనల్ కమిష్నర్లు) పర్యవేక్షణలో పని చేస్తూ ప్రభుత్వం లోని స్థానిక సంస్థలశాఖకు బాధ్యత వహించేవి.

లోకల్ సెస్సును వసూలు చేసే మూలధనం 1309 ఫస్లీ (1900)లో వచ్చింది మారుతున్న పరిస్థితులకు అనుకూలంగా 1317 ఫస్లీ (1908), 1319 ఫస్లీ (1910) 1349 ఫస్లీ (1940)లో మూడు అనుబంధ చట్టాలు వెలువడ్డాయి. గ్రామీణ ప్రాంతాల నుండి వసూలవుతున్న లోకల్ సెస్సును పూర్తిగా జిల్లా, తాలూకా కేంద్రాలకే వినియోగ మౌవుతున్న పద్ధతికి ఈ చట్టాల వల్ల స్వస్తి చెప్పబడింది. 1343 ఫస్లీ (1934) నుండి ప్రభుత్వం ఈ బోర్డులో గ్రామీణ సభ్యుల సంఖ్యను పెంచి గ్రామ ప్రాంతాల అభివృద్ధికి ఎక్కువ ప్రాధాన్యతనివ్వబడింది. మునిసిపల్ తాలూకా కమిటీల గణనం 1900 లో వచ్చినా, ఇవి వని ప్రారంభించటానికి చాలా కాలమే పట్టింది. 1934 లో వివిధ మునిసిపల్ కమిటీలలో అనధికార సభ్యుల కోటాను పెంచడం వల్ల చిన్న చిన్న పట్టణాలలో కూడా అనధికార సభ్యుల మెజారిటీతో టౌన్ కమిటీ లేర్పాటుకు అవకాశం లభించింది. అయితే వీటి అధికారాలు, విధుల గురించి ఒక నిర్దిష్ట ప్రకటన ఇంతవరకు వెలువడనందున పూర్వపునిజాంప్రభుత్వం 1942 లో స్థానిక సంస్థల కార్యనిర్వహణకు ఒక బృహత్తర పథకాలతో ఈ క్రింది చట్టాలను ప్రకటించింది.

(1) స్థానిక సంస్థల రుణ చట్టం. (2) పంచాయతీల చట్టం, (3) జిల్లా బోర్డుల చట్టం, (4) మునిసిపల్, టౌన్ కమిటీల చట్టం. (5) పారిశుద్ధ్య అధికారాల చట్టం. (6) కంటోన్మెంటు చట్టం. మొదట నిర్దేశించిన చట్టంలో ప్రజా సౌకర్యాల వసులు చేపట్టటానికి ప్రభుత్వం నుండి ఇతర సంస్థల నుండి వ్యక్తుల నుండి ఋణాలను స్వీకరించే అధికారాలు స్థానిక సంస్థలకు మొదటిసారి లభించాయి లభించిన యీ అవకాశాన్ని కొన్నిస్థానిక సంస్థలు చక్కగా వినియోగించుకొని మంచి పేటి పథకాలకు, మురికి వాడల నిర్మూలనకు చక్కని కృషి సల్పాయి. పంచాయతీ చట్టం రాక ముందు సహకార చట్టం క్రింద వని చేస్తూన్న గ్రామీణ పునరుద్ధరణ సంఘాలు స్థానిక రెవిన్యూ అధికారులు. సహకార శాఖ అధికారుల ఆజమాయిషీలో వనిచేసేవి. గ్రామాభివృద్ధి కార్యక్రమాలలోను, సివిల్ కేసుల తగాదాల పరిష్కారం లోను ఇవి ఇంత వరకు ప్రశంసనీయమైన కృషి సల్పినందున, గ్రామీణ పునరుద్ధరణ సంఘాలే పంచాయతీ కమిటీలుగా చట్టబద్ధమైన రూపం ఇవ్వాలి. 2,500 నుండి 5,000 జనాభా గల గ్రామాలలో ఈ పంచాయతీలు లేర్పడాయి.

1928-48 మధ్య స్థానిక పరిపాలనను పటిష్టపరచటానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకొంది. లోకల్ ఫండు మంజూరీ సంఖ్యను పెంచి వారి అధికారాలను విస్తృతపరిచారు. జిల్లా బోర్డులకు ఎక్కువ అధికారాలు అప్పజెప్పటం జరిగింది. ప్రభుత్వం నామినేటు చేసిన సభ్యులు కలెక్టర్ కార్యధారం లగ్గించటానికి జిల్లా బోర్డు కార్యదర్శుల పదవులను సృష్టించారు.

వెయ్యికిమించి జనాభాగల గ్రామాలలో పాఠశాలల తనిఖీ నిమిత్తం పరిపాలనా సౌలభ్యం కోసం పర్యవేక్షణ స్థానిక పరిపాలన సంస్థలకివ్వడం జరిగింది.

3. ఇవి గ్రామ పంచాయతీలకు స్థిరమైన సౌకర్యాలను మాత్రమే అందగలవని తేల్చారు.

4. వీటి అధికార [illegible] లోగోళక భూస్వామ్యాన్నిబట్టి పర్యవేక్షణ సాంఘిక అవసరాల దృష్టిలోకావు.

పైన పేర్కొన్న లోపాలను సాధ్యమైనంత వరకు తొలగించటానికి 1958లో హైదరాబాద్ గ్రామ పంచాయతీ చట్టం ఏర్పడింది. ఈ చట్టంలో గ్రామ పంచాయతీల అధికారాలను విస్తృత పరచడమేగాక ఆర్థిక వనరులను వృద్ధిపరచటానికి ప్రయత్నించబడింది.

1956 గ్రామ పంచాయతీ చట్టం

1. వెయ్యి నుండి ఐదు వేల జనాభా గల అన్ని గ్రామాలలో గ్రామ పంచాయతీల నెలకొల్పుట.

2. మరీ చిన్న గ్రామాలైతే రెండు, మూడు గ్రామాలలో ఒక గ్రూపు నేర్పరచి గ్రామపంచాయతీ యానిటు స్థాపించుట.

3. జనాభా పట్టికలలో సభ్యులందరూ గ్రామపథ సభ్యులై ఉండుట.

4. పంచవర్షంలో రెండు సార్లైనా గ్రామ పథం నేర్పాటుచేసి, ప్రస్తుత పంచవర్షంలో గ్రామ పంచాయతీలు చేబట్టిన కార్యక్రమాల గురించి రానున్న పంచవర్షానికి చేబట్టనున్న కార్యక్రమాల గురించి గ్రామపథల ఆమోదం పొందుట.

(150) మంది ఓటర్లలో ఒక నియోజకవర్గం ఏర్పరచి, జనాభానుబట్టి గ్రామాలను 8 మంది 12 నియోజకవర్గాలుగా విభజించాడు. అంటే, గ్రామపంచాయతీలలో కనీస సభ్యులసంఖ్య 8. గరిష్ట సభ్యుల సంఖ్య 12 అన్నమాట. హరిజన, గిరిజన సభ్యులకు సీట్ల రిజర్వేషన్ లభించింది. ఎన్నికైన సభ్యులు తమలో ఒకరిని సర్పంచుగాను, మరొకరిని ఉపసర్పంచుగాను ఎన్నుకొంటారు. మొదటి దశాబ్దిలో గ్రామ పంచాయతీల కాలపరిమితి 3 సంవత్సరాలు నిర్ణయించబడింది. అవసరమైనపుడు ప్రభుత్వం వీటి కాలపరిమితిని ఒక సంవత్సరం వరకు పొడిగించవచ్చును. సర్పంచును అధికారం నుండి తొలగించడానికి 2/3 మెజారిటీ అవసరం ఉపసర్పంచ్‌ను కేవలం మెజారిటీ ఓటుతో తొలగించవచ్చు పంచాయతీ కమిటీ సమావేశాలకు సర్పంచు అధ్యక్షత వహిస్తారు. ఈ కమిటీ సమావేశాలు నెలకొకసారి తప్పనిసరిగా జరుగవలసి ఉంటుంది. ఈ చట్టాన్ని పరిశీలించిన వన్నతే గ్రామపంచాయతీల కార్యనిర్వహణ ఎక్కువగా సర్పంచ్ దక్షతపై ఆధారపడి ఉన్నట్టగుపిస్తుంది.

విస్తృతమైన కార్యరంగం

గ్రామపంచాయతీల విధులనుమళ్ళింగా మూడుభాగాలు చేయవచ్చు (1) తప్పని సరిగా చేయవలసినవిధులు (2) యోచించి నిర్ణయించుకొన్న విధులు

(3) ఐచ్ఛికాయింపుపై వచ్చిన విధులు గ్రామపంచాయతీల విధులలో పరిపాలన పరమైన విధులు పారకవిధులు, సాంఘిక సంక్షేమ విధులు, అభివృద్ధి విధులు, గణాంకశాఖ విధులు, న్యాయ శాఖ విధులు, పోలీసుశాఖ విధులు-ఇలా ఎంతో కార్యధారాన్ని పంచాయతీలకప్పగించడం జరిగింది. గ్రామ పారిశుద్ధ్యం ప్రజారోగ్యం, మంచినీటి సరఫరా రహదార్లు, భవనాలు రోడ్లకిరువైపుల మరుగుదొడ్ల కాల్వలనిర్మాణం, పబ్లిక్ లాటెరీలు స్నానాలగదులు, బ్రాగేసీటి బావుల, చెరువుల నిర్వహణ, ప్రసూతిశాలలు శిశు సంక్షేమ మందిరాల నిర్మాణం అంటురోగ నియంత్రణకు చర్యలు, అవసరం లేని గుంటలు, నూతల పూడ్చివేసి, బండ్ల బొడ్లు, పండ్ల మార్కెట్లు, దర్శశాలల నిర్మాణం, గ్రామీణ రోడ్ల నిర్మాణం. వైద్యశాలల పై పర్యవేక్షణ మొదలైనవి పౌర విధులలో చేర్చబడినవి. విద్య, సాంఘిక సంక్షేమం, లైబ్రరీలు, విశ్రాంతి స్థలాలు, పశుశాలయాలు,

(మిగతా రేపు పేజీలో)

ఆమె వేసిన 'శిక్ష'

ఇటీవలే సినిమా రాలనంతజనం. ఆ సినిమా ఆలోచేపేడుదల. అందుకే జనం థియేటర్ లోపల కిక్కిరిసిపోయింది. ఆడ-మగ తెలియకుండావుంది. టిక్కెట్లకై చీమల బారులా నిలుచున్నారు జనం. ఇక అధిమాన సంఖ్యలగోల చెప్పరాకుండా వుంది.

నామిత్రుడు కృష్ణనేను సినిమాకెళ్ళాము ముందుగానే మావాడు అడ్వాన్సుబుకింగ్ టిక్కెట్లు తీసుకున్నాడు. అందుకే మాకే మంత యిబ్బంది అనిపించలేదు హాయిగా వెళ్ళి హాలులోకూర్చున్నాము. మా ముందు సీట్లో ఒకఆమ్మాయి వచ్చికూర్చుంది. ఆమె నీలిరంగుచీరతో, ఆదేరంగు బ్లౌజుతో, నుదుట చుక్కబొట్టు, విశాలమైన కన్నులతో, నల్లని తనకురులతో తెల్లనిపూలు తురుముకుంది. ఆమెనుచూస్తే సినిమాల్లోని చంద్రికకలావుంది.

పిక్చర్ మొదలైంది. పేరు చూయిస్తున్నారు. మావాడు కనకవి చూయించే పేర్లన్నీ చదువుతున్నాడు. "ఒరేయ్; చంద్రికకనకదాసాంబిరోయ్;" అంటూ నా భుజంపై చెయ్యివేసి చెప్పాడు. చంద్రికకనగానే మావాడు అనేసరికి ఆ అమ్మాయి మెల్లగా వెనక్కి తిరిగిచూసింది.

పిక్చర్ మొదలైంది. రెండుపాటలు కూడా అయినాయి. మావాని చూపులన్నీ పిక్చర్ పైనలేవు. ఆఅమ్మాయిపైపే చూస్తూ ఎన్నోసారి చూస్తున్నాడు. తెరపిదకు నాకేదో ఇదిగావుంది. ఆ అమ్మాయి ప్రక్కన ఎవరోస్టూడెంట్స్ కూర్చున్నారు.

ఆ అమ్మాయి అప్పుడప్పుడు వెనుకకిరిగి చూస్తోంది. మావాడు కుర్చీక్రిందనుండి ఆమెవైపుకళ్ళకు తనకళ్ళు జాకిస్తున్నాడు కాబోలు. అందుకే ఆ అమ్మాయి వెనక్కి తిరిగిచూస్తోంది. ఆ అమ్మాయి అలా వెనకకు తిరిగిచూస్తున్నప్పుడల్లా తన నల్లని కురులలో తురుముతున్న నీరమల్లెలు పరిమళాలను విరజిమ్ముతున్నాయి. నా నాసికపుటాలు ఆదరగొడుతున్నాయి. నేనూ ఆమెవైపే చూస్తూ కూర్చోవాలనుకున్నాను. కాని మేమిద్దరమూ సినిమా చూడకుండా ఆ అమ్మాయినే చూస్తూ కూర్చున్నామంటే కుర్రసినిమా వాళ్ళనుకుంటారు.

ఇంటర్ వెల్ అయింది. టీక్రాగడానికి నేను బయటకొచ్చాను. వాడుమాత్రం రాలేదు. అక్కడే తూర్చున్నాడు. ఆ అమ్మాయితో మాట్లాడి సరిపడటం చేసుకునే అంతటివాడని తెలిసే వాన్ని రమ్మన

"రసస్రవంతి"-"కావ్య సుధ"

మంటూ నేనొక్కడినే టీక్రాగడానికి బయటికొచ్చాను. మళ్ళీ తిరిగివెళ్ళేసరికి మావాడు చిరుచిరునవ్వులు చువ్వుతున్నాడు.

"ఏరా! ఎంటీ సంగతి" అన్నాను.

"సంగతిలేదు గింగతీలేదు కూర్చోరా! అందరూ మనలనే చూస్తున్నారు" అన్నాడు వాడు.

"ఏమైనా మాట్లాడావా!" అన్నాడు నవ్వుముఖంతో.

"ఏమి మాట్లాడలేదురా! బాబూ-పేరు మాత్రం చెప్పండి!"

"ఆ!! పేరు చెప్పింది. ఏం పేరు చెప్పరా!" అంటు ఉత్కంఠతో అన్నాడు.

"అబ్బ! ఆగరా!! చెబుతాను నీవు మాత్రం నావైపు చూడకుండా అటు సినిమాచూడు" అన్నాడు.

సరే అలాగేనంటూ సినిమా చూస్తుంటే మధ్యలో "చంద్రికక" అన్నాడు.

"ఒరేయ్ కృష్ణ! మనము మొదట అనుకున్న పేరే నిజమైందిరోయ్" అన్నాడు.

సినిమా వదిలేశారు. ఆ అమ్మాయిని వెంబడిద్దామన్నారు మావాడు. అలాగే సరే నన్నాను. ఆ అమ్మాయి మరోఅమ్మాయిని కల్సుకొని బస్సుస్టాపు దగ్గరకువచ్చింది. ప్రక్కనున్నవాళ్లదూని మక్కెలిరిగిదం కాదు.

ఇంటర్ వెల్ అయింది. టీక్రాగడానికి నేను బయటకొచ్చాను. వాడుమాత్రం రాలేదు. అక్కడే తూర్చున్నాడు. ఆ అమ్మాయితో మాట్లాడి సరిపడటం చేసుకునే అంతటివాడని తెలిసే వాన్ని రమ్మనటంలో అంతటివాడని తెలిసే వాన్ని రమ్మన

"రసస్రవంతి"-"కావ్య సుధ"

మంటూ నేనొక్కడినే టీక్రాగడానికి బయటికొచ్చాను. మళ్ళీ తిరిగివెళ్ళేసరికి మావాడు చిరుచిరునవ్వులు చువ్వుతున్నాడు.

"ఏరా! ఎంటీ సంగతి" అన్నాను.

"సంగతిలేదు గింగతీలేదు కూర్చోరా! అందరూ మనలనే చూస్తున్నారు" అన్నాడు వాడు.

"ఏమైనా మాట్లాడావా!" అన్నాడు నవ్వుముఖంతో.

"ఏమి మాట్లాడలేదురా! బాబూ-పేరు మాత్రం చెప్పండి!"

"ఆ!! పేరు చెప్పింది. ఏం పేరు చెప్పరా!" అంటు ఉత్కంఠతో అన్నాడు.

"అబ్బ! ఆగరా!! చెబుతాను నీవు మాత్రం నావైపు చూడకుండా అటు సినిమాచూడు" అన్నాడు.

సరే అలాగేనంటూ సినిమా చూస్తుంటే మధ్యలో "చంద్రికక" అన్నాడు.

"ఒరేయ్ కృష్ణ! మనము మొదట అనుకున్న పేరే నిజమైందిరోయ్" అన్నాడు.

సినిమా వదిలేశారు. ఆ అమ్మాయిని వెంబడిద్దామన్నారు మావాడు. అలాగే సరే నన్నాను. ఆ అమ్మాయి మరోఅమ్మాయిని కల్సుకొని బస్సుస్టాపు దగ్గరకువచ్చింది. "ఆరేయ్ కృష్ణ! యికలాభం లేదన్నాను మావాడితో." ఒకటవ నెంబర్ బస్సు వచ్చింది. ఇద్దరూ వెళ్ళిపోతారేమోనను కున్నాము. కాని తనితో వచ్చినఆమ్మాయిని బస్సెక్కించి తను అక్కడే నిల్చుంది. ఆయితే మనస్లాల్ చెడిపోలేదనుకున్నాం.

2, 45, 90, 91, 107, 128. ఆమె యేబస్సెక్కాలోగాని ఆ యాటలో వెళ్ళవలసిన బస్సులన్నీ వెళ్ళాయి. ఆ అమ్మాయి యే బస్సులో ఎక్కలేదు. మాకు ఆశ్చర్యమేసింది. ఆమె మరో అతని కారకు వెయిట్ చేస్తుందేమో అనుకున్నాము.

తుంపరగా వర్షం కురుస్తోంది. హుంసలా మెల్లగా సడికి ప్రారంభించింది. మేమిద్దరమూ ఆమె వెనకాలే మెల్లగా నడుస్తున్నాము. అలా ఆమె నడుస్తూ చిక్కడపల్లి దాటింది. అప్పుడప్పుడు వెనుతిరిగిచూసి చిన్నగా నవ్వుతోంది.

"ఒరేయ్! కృష్ణ నాకాళ్ళు పీకుతున్నాయి. ఎదరా బస్సెక్కుదాము. యింకా యెంతదూరం ఆ అమ్మాయి వెనకాల నడుస్తూపోదాము" అన్న నామాట వాడు పినిపించుకుంటేనా అలాగే ఆమె వెనకాల నడుస్తూ నారాయణగూడ దాటినాము. ఎవరైనా మనల వెనకాలనుండి చూస్తారేమో నని కాలేజు మావాడు మరో పుల్ పాంట్ పైనుండి నడుస్తున్నాడు. అలాగేరా నాబంగ్లా అన్నాను.

వర్షం మరికొన్ని జోరుగానే పడుతోంది.

ఇలాగే ఈ వానలో తడుస్తు ఆ అమ్మాయి వెంట తిరిగామంటే వాళ్ళయిన్లు చూడ్డమేకాదుగా రేపు యే గాంధీహాస్పటల్‌కో వెళ్ళాలి" అన్నాను.

"అయినా ఏమీ పర్వాలేదు, పదరా నన్నాని" అంటూ లాక్కెళ్తున్నాడు.

ఆ అమ్మాయి వై.ఎమ్.సి.ఎ. టర్న్ అయింది. బస్టాండ్ దాటగానే కాలేజు ఆ అమ్మాయి చెప్పు బొంతరాయికి తగిలి పుటుకుమన్నది. అటు-ఇటు చూసింది. పట్టుపెట్టికింది. లాభంలేదు. కాలేజు మావైపుచూసింది. ఆ బస్టాండ్ లో యే మెకానిక్ దుకాణం కానరాలేదు.

నేనుమావాడితో నాకప్పుడు జ్ఞాపకమొచ్చిన శ్రీ ఉత్పలగారి "ఈ జంటనగరాలు-హేమంతశిశిరాలు" లోని కొన్ని మా ఈ పరిస్థితిని చిత్రించినటువంటివద్యాలు.

"బొంతరాయి తగిలి పుటుకుమన్నది చెప్పు.

నడిబజారులోన నగరాలు,
వెంటనే రెయిలేజులు వెనకినాడ
జటు కాగితములు ప్రాతయుత్తరములు
పక్కనుండొక్క పైనయుదినలకున్న
జేజుగుడ్డతో మేనిమిద్దెనుడుడిచి.
తెగినచెప్పులో నతికష్టముగనుగనిలి
అరుగుగేల నామడయట్లు నడచునపిడి
చెప్పతిని విలపించిలాడి తెలెప్పపిడి
పగిడిపూర్గిగా తెగినది పాడిక
చెప్పుకేలబట్టి చేరుదామన్నా
తెరుదుపడినవాడు దెదురునేమో
ప్రాతచెప్పులనుచు బాలపేయుదమన్న
ప్రాణ మొప్పర్లదు..... ...అని"

"అరేయ్ గాడిదా! ఈదుకోరా! నాకేమో జాలివేస్తోంటే నీవేమో పద్యాలు పలికిస్తున్నావు" అన్నాను కోపంగాచూస్తూ.

"నీకంత జాలిగావుంటే పాపం! నీ చెప్పులివ్వరాదు" అన్నాను. వాడు అంటకూ సంసిద్ధమైనాడు. ఒరేయ్ బాబు వొద్దురా అని అగిట్టేశాను.

ఆ అమ్మాయి అలాగే ఇంటర్ కాలేజీలోకి వెళ్ళింది.

"ఇకయింతే సంగతులు ఏదమన్నాను" మావాన్ని, వాడిచోరణి వాడిదే"

"కాస్తా ఆగరా! మళ్ళీ ఆ అమ్మాయి 5 నిముషాలలో బయటికి వస్తుంది." అన్నాడు.

నాకు కాళ్ళు పీకుతున్నాయి. వెళ్ళి ఒక అరుగుపై కూర్చున్నాను. వాడుకూడా వచ్చి నా ప్రక్కన కూర్చున్నాడు. వర్షమలో తడిసినందుకు నాకు చలిచలిగా వుంది. ఐదు పది నిదిహేను నిమిషాలయింది. ఎంతోమంది అమ్మాయిలు పోతున్నారు. కాని ఆ అమ్మాయిమాత్రం వెళ్ళలేదు. అని అనుకుంటున్నాము. ఇద్దరమూ అంతలోనే కొంచెం అమ్మాయిలతో కలసి బయటికొచ్చింది. నేను చటుక్కున తన చెప్పువంక చూశాను. ఎదో నిమ్నుతగిలించింది.

మళ్ళీ ఆ అమ్మాయి వెనకాల నడుస్తున్నాము. మావాడు బనాయించడం మొదలెట్టాడు. ఆ అమ్మాయిలంతా వై.ఎం.సి.ఎ బస్సుస్టాపు దగ్గరకే వెళ్లున్నారు. చకచకా ఆ అమ్మాయిలతో మళ్ళీ కలుస్తానని చెప్పి మహిళా కళాశాలలోకి వెళ్ళింది.

ఇకమావాడు చెబుతే వినడని తెలిసి నేనువచ్చి బస్సెక్కాను. అప్పుడునాలుగు ఇరవై అయింది. టైమ్. మేము ఆ అమ్మాయి వెనకాల తిరుగుతూ 2 గంటలయింది. బస్సు కదులుతుండగా వడుగెత్తివచ్చి వాడుకూడా బస్సుక్కాడు చేశాడు.

"ఒరేయ్! కృష్ణ పాపం ఆ అమ్మాయి దగ్గర డబ్బులు లేనట్టున్నాయిరా అందుకే అక్కడినుండి యింతదూరం నడిచి వచ్చింది. అందులోమనం ఆ అమ్మాయి వెనకాల వస్తాం. పాపం ఎంతదాదవకిందో ఏమో చివరికు మనల్ని తప్పించుకుంది. కాని ఆ అమ్మాయి మనకు జుత్తిపట్టేట్టుగా మాంచి కిక్కపేసింది. కడుపులో ఒకటే ఆకలి కాళ్ళు పీకుతున్నాయిరా!

పంచాయతీరాజ్‌సంస్థలు: ప్రజాస్వామ్యం

గ్రామరాజ్యాన్ని స్థాపించడం ద్వారా మన దేశంలో రామరాజ్యాన్ని సాధించాలని గాంధీజీ కలలు కన్నారు. స్థానిక స్వపరిపాలనా సంస్థలను స్థాపించి వాటిని పటిష్టం చేయాలన్న విధానం మన స్వాతంత్ర్యోద్యమంలో ఒకఅంతర్భాగంగా వుండేదన్న విషయం మనందరికీ తెలుసు. దేశ సౌభాగ్యం మన గ్రామ సీమలపై ఎక్కువగా ఆధారపడి వున్నదన్న విషయం మన జాతీయ నాయకులు ఎన్నడో గుర్తించారు. ఇటీవల పరిశోధనలో ఒక ముఖ్య విషయం తెలియవచ్చింది. అదేమంటే 1928 వ సంవత్సరంలో సర్దీయు శ్రీ మోతీలాల్ నెహ్రూ, శ్రీ నిరంజన్ దాస్, శ్రీ హకీమ్ అజ్మల్ ఖాన్ ప్రభృతులు స్వాతంత్ర్యం సిద్ధించిన తదుపరి భారతదేశానికి పంచాయతీల ప్రాతిపదికపై ఒక రాజ్యాంగాన్ని రచించారు. నవభారత రాజ్యాంగం ఈ విధంగానే రూపొందగలదనే ఎందరో నాయకులు

ఎన్. యతిరాజారావు

రాష్ట్ర పంచాయతీరాజ్య పరిషత్తు అధ్యక్షులు

తలంచారు. అలాజరుగనందుకు రాజ్యాంగ నిర్మాణ సభలో పెక్కుమంది సభ్యులు తమ విచారాన్ని వ్యక్తపరిచారు. పరిమిత పంచాయతీలను స్థాపించాలని ఒక నిర్దేశక సూత్రాన్నిమాత్రం రాజ్యాంగంలో పొందుపరచడం జరిగింది.

నవభారతనిర్మాత, భారతరత్న పండిత్ జవాహర్‌లాల్ నెహ్రూగారికి గ్రామసీమల పైన అపారమైన ప్రేమ వుండేది. ప్రజాస్వామ్యంపై అచంచల విశ్వాసం వున్న ఆయనకు గ్రామప్రజల స్వశక్తిపై ఎంతో నమ్మకం వుండేది. అతిగాక నూటికి ఎనభై వంతుల మంది ప్రజలు నివసించే గ్రామాలు అభివృద్ధి చెందనిదే భారత దేశం ముందుకు పోజాలదని ఆయన గట్టిగా నమ్మారు. ఆ నమ్మకం ఫలితమే 1952లో దేశవ్యాప్తంగా ప్రారంభమైన సమాజ వికాస పథకాలు. వివిధ సాంకేతిక రంగాలలో నిపుణులైన అధికారులు, ప్రజాప్రతినిధుల సలహాల మేరకు అభివృద్ధి కార్యక్రమాలను రూపొందించి ప్రజల సహకారంతో వాటిని అమలు చేయాలన్నదే ఈ సమాజ వికాస కార్యక్రమాల ధ్యేయం.

మొదటిప్రణాళికా కాలంలో అనుకున్న మేరకు ఈ కార్యక్రమాలు విజయాన్ని పొందలేక పోయాయి. ఈ విషయాన్ని దర్యాప్తు చేసిన బల్వంతరాయ్ మెహతా కమిటీ వారు ఈ కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులకు అప్పచెప్పాలని సూచించారు. ఈ సిఫారుసులను అనుసరించి గ్రామాలలో పంచాయతీ, బ్లాకు స్థాయిలో పంచాయతీసమితి, జిల్లాస్థాయిలో జిల్లాపరిషత్తులనే మూడు అంచల గ్రామీణ స్వపరిపాలనా సంస్థలను మొట్టమొదటిసారిగా స్థాపించిన ఘనత రాజస్థాన్‌లోపాటు మన రాష్ట్రానికే దక్కింది. ఈ నాడు మన గ్రామ పంచాయతీ ప్రజలు ఎన్నుకున్న సభ్యులలో కూడుకొని వుంటుంది. ఆ సభ్యులాయందరూ 'సర్పంచ్' అనే తమ నాయకుని ఎన్నుకుంటారు. రోడు, వీధులను శుభ్రపరచడం, దీపాలను పెట్టడం, ముడుగు నీటి పారుదల మంచినీటి సౌకర్యం వంటి విధులను పంచాయతీలకు అప్పగించడం జరిగింది. ఆర్థిక సోమత, వీలుఉన్నబోట్లా ఇతర ప్రజాక్షేమ కార్యక్రమాలనుకూడా పంచాయతీలు చేపట్టడానికి వీలు కల్పించబడింది. ఇక బ్లాకు స్థాయిలో ఏర్పడ్డైన పంచాయతీ సమితికి నిమాణనికాన కార్యక్రమాలను, ఇతర అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించే అధికారాలు ఇవ్వబడ్డాయి. ఇదిగాక ప్రభుత్వం అప్పజెప్పే ఏ సంస్థను గానీ, కార్యక్రమాన్నిగానీ, ప్రభుత్వ ప్రతినిధిగా పంచాయతీ సమితి చేపట్టడానికికూడా వీలుకల్పించడం జరిగింది. పంచాయతీ సమితిలో ఆ బ్లాకులోని గ్రామ పంచాయతీల సర్పంచులు, ఆ ప్రాంతపు శాసన సభ్యులూ మరికొందరు కోఆప్టెడ్ సభ్యులూ వుంటారు. వారంతా సమితి అధ్యక్షుని ఎన్నుకుంటారు.

ఇకపోతే, జిల్లాస్థాయిలో ఏర్పడ్డ జిల్లా పరిషత్తు సమితి కార్యక్రమాలపాలను పర్యవేక్షిస్తూ వాటిని సమన్వయ పరుస్తూ వుంటుంది. నెకంతరీ విద్యాబోధన పూర్తిగా జిల్లాపరిషత్తులపరం చేయబడినది. ఇదిగాక, సమాజ సంక్షేమ కార్యక్రమాలు, కొన్ని మధ్యతరహా నీటి వాడుదల సౌకర్యాలను కూడా పరిషత్తులు నిర్వహిస్తాయి. పంచాయతీ సమితి అధ్యక్షులు, జిల్లా కలెక్టరూ ఆ ప్రాంతపు శాసన సభ్యులూ, మరికొందరు కోఆప్టెడ్ సభ్యులూ, జిల్లాలోని పార్లమెంటు సభ్యులూ జిల్లా పరిషత్తులో సభ్యులుగా వుంటారు.

1959 నవంబరు 1వ తేదీన అమలులోనికివచ్చిన ఈ సంస్థలు ప్రజోపయోగకరమైన ఎన్నో కార్యక్రమాలను విజయవంతంగా చేపట్టాయి. కొన్ని కొన్ని విషయాలలో అనుకున్న మేరకు విజయాన్ని సాధించలేక పోయిన మాటకాదనలేనిదే. ఈ విషయాలను ప్రస్తావించే ముందు వీటినుంచి మనం ఎట్టి పరిజ్ఞానాలను ఆశించామో ఇప్పుడు చెప్పుకుందాము.

మొట్ట మొదటి విషయం ప్రజాస్వామ్యపు పునాదులు గట్టిగా వుండాలంటే స్థానిక స్వపరిపాలనా సంస్థలను పటిష్టం చెయ్యక తప్పదు. ప్రమిత్వాధికారాన్ని ఏ కొద్ది మందికో అప్పగించక, వివిధ స్థాయిలలో వేలకొలది మంది ఎన్నికైన ప్రజాప్రతినిధులపరం చేస్తే నిరంకుశత్వం అనే తిరోగమనాన్ని నివారించటం జరిగింది. రెండవది - ప్రజాస్వామ్యం

(మిగతా రేపు పేజీలో)

వర్తమాన ఐంద్రజాలికుడు కామేశ్

రేడియోను పోలిన కాస్త పెట్టెనుండి మీరు కోరిన ఏ పాటనైనా వినిపిస్తుంటే నమ్మడం కష్టసాధ్యం కాని యువ ఇంద్రజాలికుడు బావరాజు కామేశ్ చేసి చూపే తమత్కారాలలో అదొక్కటి. మీరు తెలుగు సినిమా పాటనే కాదు, హిందీ సినిమా పాటను కూడా వినవచ్చు. అంతేకాదు. ఆ పెట్టెలో నుండి వక్షపాతీలు, కూర కూడా పుట్టించగలరు.

స్టేజీమీద మీరు కోరిన ఏ వస్తువునైనా ఆయన సృష్టించగలరు. రేడియోలు, చీరెలు, ఇతర వస్తువులతో స్టేజీని నింపివేయ గలరు.

కాకినాడ జిల్లాలో జన్మించిన కామేశ్ ఆంధ్రా యూనివర్సిటీలో గణిత శాస్త్రంలో పట్టం పుచ్చుకున్నారు. నూనూగు మీసాల వయసులోనే ఆయన దృష్టి ఇంద్రజాలం హిప్నాటిజం పైపు మళ్ళింది. ఒక కోయవానివద్ద ఆయన ఇంద్రజాలవిద్యలో తొలిపాఠాలు నేర్చుకున్నారు. రెండేళ్ళ అభ్యాసం తర్వాత 1967లో మొదటి ప్రదర్శన కాకినాడలో ఇచ్చారు. వి వి నటి జనన తండ్రివగ్గర, ప్రముఖ ప్రఖ్యాత ఇంద్రజాలికుడు కీ. శే. శ్రీ ఎ. సి. సర్కార్ వద్ద కూడా కొంత శిక్షణ చేశారు. తర్వాత ఇంద్రజాల ప్రదర్శనను వృత్తిగా చేపట్టి ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలలో సుమారు 230 ప్రదర్శనలిచ్చారు.

ఆ మధ్య రాజభవన్‌లో గవర్నర్ ఓబులరెడ్డి సమక్షంలో ఇచ్చిన ఒక ప్రదర్శనలో పట్టిచేతులలో నుండి బియ్యం గింజలు రాలేటట్టు చేశారు. మొదట జాకీచేతులను అందరికీ చూపుతారు. తర్వాత పేకముక్కలను చేతిలోకి తీసుకొని కలపడం ప్రారంభిస్తారు. అందులో నుండి దాన్యం రాలుతుంది.

హిప్నాటిజం అంటే ఎడుటి బాజీ నమ్మించే విద్య తప్ప ఇంకేమీ కాదని కామేశ్ సులభ నిర్వచనం చెబుతారు. మీకు తలనొప్పిగుంది అని ఆయన చెప్పాడంటే మీరు నిజంగా ఉందని నమ్మేస్తారు. తలనొప్పి వచ్చినట్టుగానే తోస్తుంది. గణిత శాస్త్రంలో పట్టభద్రుడైన కామేశ్ హిప్నాటిజాన్ని వృత్తిగా ఎంచుకున్నారు. ఈ రంగంలో తన ప్రతిభ రాణించడానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని ఆయన అభిప్రాయం.

ఈమధ్య కామేశ్ ఎక్స్‌రే కళ్ల సంపాదించారు. కళ్ళకు గంతలు కట్టుకుని రద్దీగాఉన్న వీధులలో మోటారు సైకిలు, జీపు నడపగలరు. ఆంధ్ర ప్రాంతంలోని అనేక పట్టణాలలో ఆయన అవనిచేసి కొంతమందిని ఆశ్చర్యచకితులను చేశారు. ఈవని ఇతర ఇంద్రజాలికులు కూడా చేస్తుంటారు. కామేశ్ ఒక అడుగు ముందుకువేశారు. మీరు చేతిలో పేకముక్కలు పట్టుకుని ఇంట్లో కూర్చుంటే ఆయన పోలీసేసి మీచేతిలో ఏ డేముక్కలు ఉన్నాయో చెప్పగలరు.

చెక్కపెట్టెనుండి చీరెను సృష్టిస్తున్న దృశ్యం

కామేశ

ఈవారం గ్రహఫలం

30-11-75 నుండి 6-12-75 వరకు

ప్రొఫెసర్ మారి. ఎం. ఎ. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రాలజీ. 1-9-1118/20 దయానందనగర్. విద్యానగర్. హైదరాబాద్. 44.

గ్రహస్థితి

కేతువు సింహంలో,
బుధుడు మిథునంలో,
శని కర్కాటకంలో,
శుక్రుడు 1 నుండి శుక్రవారం తులలో,
రవి. బుధులు వృశ్చికంలో,
గురుడు మీనంలో,
చంద్రుడు తుల, వృశ్చికం, ధనుస్సు, మకరాల్లో

మేషం

(అశ్వని. భరణి కృత్తిక 1. ఏప్రిల్ 15 మే 14 మధ్య పుట్టిన వారికి)

మీ ఆర్థికస్థితి ఈ వారంలో మీకు సంతృప్తినీయగలుగుతుందనే చెప్పవచ్చు. ఈ వారంలో మీ చేతికి ఏదో రీతిగా డబ్బు అందుతూనే ఉంటుంది. కాని ఖర్చులు చాలా హెచ్చుగా ఉండడంవల్ల మీరు ఆశించినంత హెచ్చు మొత్తాన్ని నిలువ చేసుకొనే అవకాశం ఉండక పోవచ్చు. మీరీ వారంలో తల పెట్టుకున్న కార్యక్రమాలో చాలా భాగం ఖర్చు, శని వారాలలో, నెరవేరుతాయి. ఈ విషయంలో మీరు శ్రమించి పని చేయడం తప్పనిసరి అవుతుంది. ఈ దృష్ట్యా మీ ఆరోగ్యంలో లోపం కలుగకుండా మీరు తగు మందు జాగ్రత్తలు తీసుకొనవలసి యుంటుంది. ఉద్యోగాలలో ఉన్నవారు తమ పై అధికారుల మెప్పును పొందడానికి నిర్విరామంగా కృషిచేయవలసి యుంటుంది. వృత్తి వ్యాపారాలలో ఏవో సమస్యలు ఎదురౌతూనే ఉంటాయి. ఆర్థిక పరిస్థితి కూడా అంతగా సంతృప్తినీయ కాలదు. ఆరోగ్యం విషయంలో కూడా తగు శ్రద్ధ అవసరం.

వృషభం

(కృత్తిక 2.3.4. రోహిణి మృగశిర 1,2 మే 15-జూన్ 14 మధ్య పుట్టిన వారికి):

ఉద్యోగాలలో అభివృద్ధికై చేస్తున్న ప్రయత్నాలు ఈ వారంలో అనుకూల ఫలితాలనీయ గల వీలున్నది. అయితే ఈ విషయంలో ఉన్నతాధికారుల సహాయాన్ని పొందడానికై మీరుకొంత శ్రమపడవలసి యుంటుంది. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి కరమైన మార్పులు జరిగే వీలున్నది. ఆర్థిక పరిస్థితి సర్వసాధారణంగా మీకు సంతృప్తి నీయగలదిగానే ఉంటుంది అయితే ఖర్చులు హెచ్చుగా ఉండడంవల్ల మీరే మాత్రం మిగుల్చుకొనే అవకాశం ఉండక పోవచ్చు రాజకీయ నాయకులు సమాజంలో తమ పలుకుబడిని పెంచుకొనడానికై ప్రత్యర్థి వర్గాలతో పోరణకు తల పడవలసి యుంటుంది. ప్రయాణాలు శ్రమకరంగా ఉన్నా చివరకు సత్ఫలితాలనే సాధించి పెట్టగలుగుతాయి.

మిథునం

(మృగశిర 3.4 ఆర్ద్ర. పునర్వసు 1,2,3. జూన్ 15 జూలై 14 మధ్య పుట్టినవారికి)

ఈ వారంలో మీరు తలపెట్టుకున్న కార్యక్రమాలన్నీ విజయవంతం అవుతాయని చెప్పగల వీలున్నది. ఈ విషయంలో ఉన్నత స్థాయిగల మీ మిత్రుల సహాయ సహకారాలు మీకు తప్పక లభిస్తాయి. ఉద్యోగాలలో అభివృద్ధికై చేస్తున్న ప్రయత్నాలు ఈ వారంలో విజయవంతం కాగలుగుతాయి. వృత్తి వ్యాపారాలలో అభివృద్ధికరమైన మార్పులు వస్తాయి. మీ ఆర్థికస్థితి మీ కెంతో సంతృప్తి నీయగల్గుతుంది. నూతన ఆదాయ మార్గాలు ఏర్పడిన కారణంగా మీ నిలువలు వృద్ధి చెందుతాయి. సాహిత్య, కళారంగాలలోమీ ప్రతిభకు రాణింపు ఏర్పడుతుంది. విందులలో వినోదాలలో పాల్గొంటారు. శుక్ర, శనివారాలలో మాత్రం మీ ఆరోగ్యంలో లోపం కలుగకుండా తగుమందు జాగ్రత్తలు తీసుకొనడం అవసరం.

కర్కాటకం

(పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష జూలై 15 ఆగస్టు 14 మధ్య పుట్టినవారికి)

మీ ప్రయత్నాలకు ఆదిలో కలిగిన విఘ్నాలన్నీ క్రమంగా తొలగిపోయి వారాంతానికి మీకు విజయం లభించేట్లు చేయగలుతాయి. అయితే మీరు ప్రతి విషయంలోనూ ఎంతో నిగ్రహంతో వ్యవహరించాల్సి ఉంటుంది. ఎదుటివారు తొందర పాటున వ్యవహరించినా మీరేమీ తొందర పడి కోపాన్ని ప్రదర్శించరాదు. శాంతం వహించడంవల్లనే మీ కెదురయ్యే సమస్యలు చాలా భాగం పరిష్కారం కాగల్గుతాయి. మీ ఆర్థికస్థితి సర్వసాధారణంగా మీకు సంతృప్తినీయగలదిగానే ఉంటుంది. ఖర్చులు హెచ్చుగాఉన్నా మీరు ఏ కొంత మొత్తాన్నయినా మీ భవిష్యదవసరాలకై నిలువచేసుకొనగల్గుతారనే చెప్పవచ్చు. మీ ఆరోగ్యం విషయంలో మాత్రం శ్రద్ధ అవసరం.

సింహం

(మఘ. పుబ్బ. ఉత్తర 1 ఆగస్టు 15 సెప్టెంబరు 14 మధ్య పుట్టినవారికి)

మీరీవారంలో ఏ ముఖ్యకార్యక్రమాలు తలపెట్టుకున్న వాటినిశ్చక్రకి నివారాలలో నిర్వహించ ప్రయత్నించడం మంచిది. మిగతాదినాలు ఓకంతగా అనుకూలింపక పోవచ్చు. ప్రస్తుతంలో మీరు ఇతరుల సహాయంపై ఆధారపడి ఏపనీ ప్రారంభించి ప్రయోజనం ఉండదు. ఉద్యోగాలలో ఉన్నవారు తమ పై అధికారుల మెప్పును పొందడానికై నిర్విరామంగా కృషిచేయవలసి యుంటుంది. వృత్తి వ్యాపారాలలో ఏవో సమస్యలు ఎదురౌతూనే ఉంటాయి. ఆర్థిక పరిస్థితి కూడా అంతగా సంతృప్తినీయ కాలదు. ఆరోగ్యం విషయంలో కూడా తగు శ్రద్ధ అవసరం.

కన్య

(ఉత్తర 2,3,4. హస్త. చిత్త 1,2 సెప్టెంబరు 15-అక్టోబరు 16 మధ్య పుట్టినవారికి)

అది సోమవారాలలో మీరు తలపెట్టుకున్న కార్యక్రమాలు కొన్నిఅయినాతప్పక విజయవంతం కాగలుతాయి. ఈవిషయంలో ఉన్నతస్థాయిగల మీ మిత్రుల సహాయ సహకారాలు తప్పక లభిస్తాయి. ఉద్యోగాలలో అభివృద్ధికై మీరు చేస్తున్నప్రయత్నాలు తప్పక అనుకూలఫలితాలనీయగల్గుతాయి. వృత్తి, వ్యాపారాలలో త్వరితమైన అభివృద్ధిని సాధించేదిగున్నది. రాజకీయ నాయకులు సమాజంలోతమ పలుకుబడిని పెంచుకోగల్గుతారు. సాహిత్యకారంగాలలో మీ ప్రతిభకురాణింపు ఏర్పడుతుంది సభలలో సమావేశాలలో పాల్గొంటారు. ప్రయాణాలు లాభిస్తాయి.

తుల

(చిత్త 3 4 స్వాతి. విశాఖ 1,2,3 అక్టోబర్ 15- నవంబర్ 14 మధ్య పుట్టిన వారికి)

మీ ఆర్థికస్థితి సర్వసాధారణంగా మీకు సంతృప్తి నీయగలదిగానే ఉంటుంది. మీ కుటుంబ వాతావరణం మీ మనస్సుకు ఆనందోత్సాహాలను అందజేయగలదిగానే ఉంటుంది. అయితే ఉద్యోగపరిస్థితుల్లో తీవ్రమయిన మార్పులు వస్తాయి. భాగ్యతలు పెరుగుతాయి. శ్రమ పెరుగుతుంది పై అధికారుల మెప్పును పొందడానికై కష్టించి పనిచేయడం అవసరం అవుతుంది. వృత్తి వ్యాపారాలలోకూడా ఏవో సమస్యలు ఎదురవుతూ మీ మనస్సునకు ఆందోళన కలుగజేస్తాయి. కాని వీటిని సకాలంలోనే మీరు పరిష్కరించగలుగుతారు. మీరు ఈ వారంలో మీకు సంబంధించిన అన్ని విషయాలలోను ఎంతో నిగ్రహాన్ని ప్రదర్శించాల్సి ఉంటుంది. ప్రయాణాలు సుఖదాయకంగానేఉంటుంది. ఆరోగ్యంలో మాత్రం లోపం కలుగకుండా ఆహార విషయంలో తగుశ్రద్ధ తీసుకోవలసి యుంటుంది.

వృశ్చికం

(విశాఖ 4 అనూరాధ. జ్యేష్ఠ నవంబర్ 15- డిసెంబర్ 14 మధ్య పుట్టినవారికి)

ఈ వారం ఎరిస్థితిలు గడచిన వారం కంటే ఏ కొంతయినా మెరుగుగానే యుంటుందని చెప్పవచ్చు. అయితే మీరు తలపెట్టుకున్న కార్యక్రమాల విజయానికై మీరు నిర్విరామంగా కృషి చేయడం మాత్రం తప్పనిసరి అవుతుంది. అయినా శ్రమకు తగిన ఫలితం లభించడంవల్ల మీ కెట్టి సంతృప్తి కలుగదనే చెప్పవచ్చు ఉద్యోగాలలో ఉన్నవారు కష్టించి పని చేస్తూ తమ మాటల చాతుర్యంతో పై అధికారుల మెప్పును పొందగల్గుతారు. రాజకీయ నాయకులు ప్రజాసేవ కార్యక్రమాల్లో పాల్గొని ప్రజల మన్ననలను పొందగల్గుతారు. వృత్తి వ్యాపారాలలో ఏవో సమస్యలు ఎదురౌతూనే ఉన్న మీరు సమయస్ఫూర్తితో నిగ్రహంతో వాటిని పరిష్కరించివేయగల్గుతారు. మీ ఆర్థికస్థితి సామాన్యమైన సంతృప్తిని మాత్రమే అందజేయగల్గుతుంది.

ధనుస్సు

(మూల. పూర్వాషాఢ. ఉత్తరాషాఢ. 1. డిసెంబరు 15 జనవరి 13 మధ్య పుట్టిన వారికి):-

బుధ గురువారాలు మాత్రమే మీకు అనుకూలమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయగల్గుతాయి. ఈసమయంలో మాత్రమే మీరు తలపెట్టుకున్న కార్యక్రమాలు కొన్ని అయినా విజయవంతం కాగల్గుతాయి. మిగతాదినాలు మీ కంతగా అనుకూలింపక పోవచ్చు. మీరీవారమంతా మీ ఆశయ సిద్ధికై నిర్విరామంగా కృషి చేయవలసి యుంటుంది. ఉద్యోగాలలో ఉన్నవారు తమ పై అధికారులపల్ల కూడా తగిన మందు జాగ్రత్తతో వ్యవహరించవలసి యుంటుంది. వృత్తి వ్యాపారాల్లో ఏవో సమస్యలు ఎదురౌతూ మీ మనస్సును చికాకుపరుస్తూ ఉంటాయి. ఆర్థిక పరిస్థితి కూడా అంతగా సంతృప్తినీయ కాలదు. ఆరోగ్యం విషయంలో కూడా తగు శ్రద్ధ అవసరం.

మకరం

(ఉత్తరాషాఢ.2.3.4.శ్రావణం.ధనిష్ఠ 1.2. జనవరి 14. ఫిబ్రవరి 14 మధ్య పుట్టిన వారికి):-

సాహిత్యకారంగాలలో మీ ప్రతిభకు రాణింపు లభిస్తుంది. విద్యా సాంస్కృతిక రంగాలు మిమ్మల్ని ఈ వారంలో ఆకర్షిస్తాయి. సభలలో సమావేశాలలో పాల్గొంటారు. నూతన వ్యక్తులతో పరిచయంవల్ల నూతన ఆదాయమార్గాలు ఏర్పడతాయి. రాయకీయ నాయకులు సమాజంలో తమ పలుకుబడిని పెంచుకొనగలుగడమేకాక అధికారయుతమైన పదవులో వినియోగింపబడే వీలుకూడా ఉంటుంది. ఇంతకాలమూ నిరుద్యోగులుగా ఉన్నవారు తమకనువైన ఉద్యోగాన్నో, వృత్తినో చేపట్టే వీలున్నది వ్యక్తులు. వ్యాపారాలు త్వరితమైన అభివృద్ధిని సాధించగల్గుతాయి. ఆర్థిక పరిస్థితి సంతృప్తినీయగల్గుతుంది. మీ నిలువలు వృద్ధి చెందుతాయి.

కుంభం

(ధనిష్ఠ.3 4.శతభిషం.పూర్వాభాద్ర1.2.3 ఫిబ్రవరి15మార్చి14 మధ్య పుట్టిన వారికి)

ఉద్యోగాలలోఅభివృద్ధికై చేయబడుతున్న ప్రయత్నాలు తప్పక విజయవంతం కాగల్గుతాయి ఇంతకాలమూ నిరుద్యోగులుగా ఉన్నవారు ఈ వారంలో మంచి ఉద్యోగంలో స్థిరపడే వీలున్నది వృత్తి వ్యాపారాలలో త్వరితమైన అభివృద్ధిని సాధించే వీలున్నది. రాజకీయ నాయకులు తలపని తలంపుగా ఉన్నతాధికారాలలో నియోగింపబడే వీలున్నది. మీరీవారంలో తలపెట్టుకున్న కార్యక్రమాలు చాలాభాగం విజయవంతం కాగల్గుతాయి. ఈ విషయంలో ఉన్నతస్థాయిగల మీ మిత్రుల సహాయ సహకారాలు తప్పక మీకు లభిస్తాయి ఆర్థిక పరిస్థితి ఈ వారంలో మీ కెంతో సంతృప్తి నీయగల్గుతుంది. ఈ వారమంతా మీ చేతికి ఆర్థికమైన మొత్తాలలో డబ్బు అందుతూ ఖర్చులు చాలా తక్కువగా ఉండడంవల్ల మీ నిలువల వృద్ధి చెందుతాయి.

మీనం

(పూర్వాభాద్ర 4. ఉత్తరాభాద్ర. రేవతి మార్చి 15 ఏప్రిల్ 14 మధ్యపుట్టినవారికి)

మీరు తలపెట్టుకున్న కార్యక్రమాలపాలిట మొదలు కొన్ని అవరోధాలు ఏర్పడినా మీ రేమి ఆందోళన చెందనవసరంలేదు క్రమంగా అవి తొలగిపోయి మీకు విజయం చేకూడుతుంది. మీ ఆర్థికపరిస్థితి క్రమంగా మీకు సంతృప్తినీయగలుతుంది. ఖర్చులు హెచ్చుగా ఉన్న మీరు అవసరమైన డబ్బు సకాలంలో మీ చేతికి అందుతుండడంవల్ల మీ కేమీ పెద్దఖర్చుంది అని పించదు. ఉద్యోగాలలో ఉన్నవారు తమ అధికారులమెప్పునుపొందడానికై కష్టించి పనిచేయవలసి యుంటుంది. ప్రయాణాలు అంతగా ప్రయోజనకరంకాకపోవు. వృత్తి వ్యాపారాలలో ప్రత్యేకమైన మార్పులు చేయాలని ప్రయత్నించడం ప్రస్తుతంలో తగదు. మీ ఆరోగ్యం విషయంలోకూడా తగు శ్రద్ధ అవసరం.

చరిత్రలో నల్లగొండ కోట

ఒకనాటి వీలగిరి. నేటి నల్లగొండ, దక్షిణ భారతదేశ చరిత్రలోనే కాకుండా, పురాణకాలంనుండి ప్రాముఖ్యాన్ని సంతరించుకొంది నల్లగొండ. ఇది పవిత్ర సీతారామం పాదధూళిచే పావనమై, అనేకానేక గాథలకు, వీర కృత్యాలకు, కీర్తి నిర్మాణాలకు, బలిష్ఠ దుర్గ పట్టణాలకు ఆలవాలమై తెలుగువారి చరిత్రలో తేజోదీప్తులు నెరజల్లింది.

నల్లగొండ సముద్ర మట్టానికి 568 గజాల ఎత్తులో, రెండుకొండల మధ్య రమణీయంగావుంది. ఆంధ్రప్రదేశ్ రాజధాని నగరం భాగ్యనగరానికి సుమారు 100 కిలోమీటర్ల దూరంలో, భోనగిరి రైల్వేస్టేషనుకు 77 కిలోమీటర్ల దూరంలో వుంది. దీని పేర బలిష్ఠమైన పట్టణ దుర్గం నిర్మింపబడింది. ప్రస్తుతం శిథిలాల్లోవున్న ఈదుర్గం గత వైభవోన్నతులకు సాక్ష్యముగా నిలబడివుంది.

తెలుగుదేశం యావత్తును తొలివారిగా అవిచ్ఛిన్నంగా ఏకరాజకీయ చత్రంక్రింద పాలించిన స్వతంత్ర కాకతీయ సామ్రాజ్యముల కాలంలో (క్రీ.శ. 1110—1323) ఈ దుర్గ నిర్మాణం జరిగిందని కొందరి చారిత్రక అధారాలున్నప్పటికి. కట్టడశైలి అంతకుపూర్వమే ఈప్రాంతాన్ని పాలించిన చాళుక్యుల కాలంలో (10వ శతాబ్దం) నిర్మింపబడిందని ఊహింపవుతుంది. ఈ ప్రాంతాన్ని 7వ శతాబ్దంవరకు కదంబులు పాలించారు తర్వాత చెప్పుకోదగ్గ చాళుక్య పాలకులే తెలుగుదేశంలో విభిన్న నిర్మాణాలు జరిగాయి. కాకతీయుల కాలంలో ఈదుర్గపురం పునరుద్ధరింపబడుటయేగాక, సమర్థ ప్రాకారాలతో, భవనాలతో పెంపుచేయబడింది. కాకతీయుల కాలంలో రేచర్ల నాయకులు (రేపలకొండ) స్వతంత్రమ కాకపూర్వం నల్లగొండ కోటను, ప్రాంతాన్ని పర్యవేక్షిస్తూ ఉండేవారు. వీరి పర్యవేక్షణకు పూర్వం రుద్రమదేవి కాలంలో (క్రీ. శ. 1296 వరకు) ఈ ప్రాంతం పానుగంటి పురాధిపతిన సారంగపాణి దేవుని ఆధ్వర్యంలోవుండేది.

నల్లగొండ పర్వతశిఖరాగ్రాన్ని ఈశాన్య దిశలో అధిరోహించి పర్వతం పైనగల కోటయొక్క ప్రధమ ప్రాకారం ద్వారా ప్రవేశించి అప్పటి నిర్మాణాలను పరిశీలించవచ్చు. శిఖరాగ్రం దాదాపు నాలుగు వందల మీటర్ల ఎత్తు వుంటుంది. శిథిలమై విరిగిపోయిన ప్రాకారాలు గాక, ప్రస్తుతం మూడు ప్రాకారాలు చెక్కుచెదరక ద్వారాలతో మన ముందు సాక్షాత్కరిస్తాయి. ఈ కోట ఒకదాని తర్వాత ఒకటిగా నిర్మించబడ్డ శిలాప్రాకారాలతో వుండుట వలన బలాన్ని కలిగివుండేది. గోల్కొండ కుతుబ్ షాహీల కాలంలో (క్రీ.శ. 1510-1688) నల్లగొండ కోటకు మరింత పటిష్ఠత ఆపాదించబడింది. శిథిలమైన బురుజులతో, ప్రాకార మధ్యభాగాలు విశాల సోపాన పంక్తుల కలియికతో, ఉపరితలంలో కుప్పలుగా కూలివున్న, రాజదర్బారు శిథిలావశేషాలతో నిల్చివుంది నేటి నల్లగొండకోట. కుతుబ్‌షాహీల నిర్మాణంలో చాలా భారీ శిలాకట్టడాలు వినియోగించారు. చిన్న చిన్న రాళ్ల వాడుక తక్కువ అనిపిస్తూంది.

రక్షణ దృష్ట్యాదరంలో, సైనిక నిర్మాణ శైలిలో ఈ నల్లగొండకోట శత్రు దుర్భేద్యమై, కేవలం ఖైదువల్లనో లేక మోసం వల్లనో తప్ప అన్యులవశంకాదని ఋజువు అవుతుంది. పాటిమట్టిని, రెల్లాన్ని మరి కొన్ని ఆకులను కలిపి మాసాలతరబడి నిల్వజేసి, ఏనుగులతో త్రొక్కించి, ఆపు నికయుగంలో వాడుతున్న సిమెంటుకన్నా బలమైన పదార్థాన్ని తయారుచేసి అనాటి నిర్మాతలు రాతిని రాతిని కల్పారు. ప్రాకారాల్లో, ఇతర నిర్మాణాల్లో కొన్ని చోట్ల రాతిని రాతిని మలచి, ఒకదానిపై మరొకటిని అష్టంగా అమర్చి అత్యంతబలంగా కోటను రూపొందించారు. ఈ కోటలోపలి వైశాల్యం దాదాపు 200 ఎకరాలు వుంటుంది.

ఆనాటి పాలకులు, పరివారం, రాజోద్యోగులు, మొదలగువారు నివసించిన గృహాలు శిథిలాల్లోవున్నా, వాటి నిర్మాణ శైలివల్ల అప్పటివారు ఎంతటి రక్షణ గృహాలను కట్టుకున్నారో, ఎన్ని సౌకర్యాలు కల్పించుకున్నారో మనకు తెలియవస్తుంది. అంతటి ఎత్తులో నల్లని బండరాళ్ళను తొలచి, పెక్కు సరస్సులను, చిగురు దావులను చేదుబావులను అంతటి ఎత్తులో త్రవ్వారు. వీటి వీరు గిరిదుర్గంలో నివసించే ప్రజలు పొసాలతరబడి సరిపోయే దానాను. కోటలోని బావులలో "పెండి గిన్నెల" బాకికి విశేషం గలదు. పెండి పాత్రలో మనం వీడుపోస్తే ఎంత పరిశుభ్రంగా గోచరిస్తుంది. ఈ బావిలోని నీరు అంత పరిశుభ్రంగా వుండుటవల్లనే ఈ బావికి ఈపేరు రావడానికి కారణం. ఇది విశాలమై, లోతుగలదావి. దుర్గిల్, వల్లదనంలో, శీతల మధుర ప్రవహదార్థాన్ని పోలివుంటుంది.

కోటలో అక్కడక్కడ కట్టడాల్లో నిలువుగా చెక్కబడిన శిల్పాలున్నాయి. వివిధ కళాత్మక నిర్మాణాలు ముక్కలై దుర్గం యావత్తూ చెల్లాచెదరై పడివుండటం మనం చూస్తాం. ప్రథమ ప్రాకారానికి దిగువన క్రిందనుండి చూస్తే ఒక చిన్న శిథిల దేవాలయం కన్పిస్తుంది. జనవాసయోగ్యమైన దుర్గం కాబట్టి "కాపురాల" గుట్ట అని ఈకొండకు ప్రతీతికూడా వచ్చింది. కాపు రంగులో కూడుకొనివున్న శిలామయమైన పర్వతం కాబట్టి ఆపేరు వచ్చిందని కొందరు అభిప్రాయపడ్డా, నీలవర్ణంగల కొండ కాబట్టి ఈ అభిప్రాయం సరికాదని నాభావన. మొదటి వివరణ సబబుగా తోస్తుంది.

కాకతీయుల పతనానంతరం. బహమన్ అను మహమ్మదీయుడు స్వశక్తిపై సైనిక బలాన్ని కూర్చుకొని నల్లగొండ కోటను వశంచేసుకొని సుస్థిరంగా ప్రకటించు కొంటాడు. ఈతడు దుర్గాన్ని మరింత బలిష్ఠం కావించాడు. కాకతీయుల పతనం దక్షిణాదిన హిందూ సంస్కృతికి ఒక పెద్ద గొడ్డలిపెట్టు. అనతి కాలంలోనే ఈ ప్రమాదాన్ని తప్పించినవారు విజయనగర సామ్రాజ్యనిర్మాతలగు (క్రీ. 1336) హరిహరరాయ, బుక్క రాయలు. కాని కృష్ణానదికి ఎగువలో గుల్బర్గా రాజధానిగా మరొక మహమ్మదీయ సామ్రాజ్యం బహమనీలచే స్థాపింపబడింది. సతతం రెండు సేనలు వాహినులు ఢీకొంటూ వుండేవి. కృష్ణకు దిగువలో విజయనగర పాలకులు, ఎగువలో బహమనీలు తమ సామ్రాజ్యాల్ని బలిష్ఠం కావించ ప్రారంభించారు. ఈ పరస్పర ప్రయత్నాల్లో, యుద్ధాల్లో ఒక్కొక్కసారి బహమనీలు విజయం సాధిస్తే, అదే కాలంలో ప్రాంతీయ పాలకులతో యుద్ధం చేయాల్సి వచ్చేది. నల్లగొండ కోటను పట్టుకోవడానికి బహమనీలు జలాల్‌ఖాన్‌తో క్రీ.శ. 1347 నుండి 1359 వరకు పెక్కు యుద్ధాలు చేయాల్సి వచ్చింది. అనుజయ పరంపరల అనంతరం బహమనీలు జలాల్‌ఖాన్‌ను దీటించారు, అల్లావుద్దీన్ బహమనీ ఆధీనంలోకి నల్లగొండ కోట, ప్రాంతం వచ్చింది. అంతవరకు నీలగిరిరేకుగా ప్రసిద్ధిగాంచిన ఈదుర్గంకు నల్లగొండ కోట అన పేరు వచ్చింది.

క్రీ.శ. 1488 లో బహమనీసామ్రాజ్యం విచ్ఛిన్నమైంది. దానిస్థానే పదు మహమ్మదీయ రాజ్యాలు ఏర్పడ్డాయి. గోల్కొండ రాజవంశం క్రీ.శ. 1510 లో స్వతంత్రం ప్రకటించి ప్రత్యేక రాజ్యం ఏర్పరచుకున్న కులీకుతుబ్‌షాహీ బహుగుణ సుల్తానులో ఒక్కడు. ఈ రాజకీయ సంక్షోభంలో దాదాపు 22 సంవత్సరాల కాలంలో నల్లగొండ మరల హిందూరాజుల పాలనలోకి (క్రీ.శ. 1488-1510 వరకు) వచ్చింది. కుతుబ్‌షాహీల కాలంలో నల్లగొండ కోట ప్రాంతీయ పరిపాలన కేంద్రం గాను, సైనికస్థావరంగాను ప్రాముఖ్యాన్ని పొందినది. కోటలో పలురకాల నిర్మాణాలు సాగాయి. అందువల్లననే ఈ దుర్గ కట్టడాల్లో హిందూశైలిలోపాటు, మహమ్మదీయ శైలికూడా స్థానం దక్కుకొంది.

దుర్గమున్న కొండను, ఎదుటగా వున్న లతీఫ్‌షాహెబ్ కొండను ఆసరాగా చేసుకొని తూర్పు పడమర దిశల్లో పెద్ద పెద్ద కట్టబడిచేసి క్రీ.శ. 1551 లో గోల్కొండ పాలకుల్లో మూడవ వాడగు ఇబ్రాహీం కుతుబ్‌షాహీచే ((క్రీ.శ. 1550-1581) ఒక పెద్ద చెరువు నల్లగొండలో నిర్మింపబడింది. వర్షజలధారంతో, పరిసర ప్రాంతములోని వాగుల నీటి కలయికతో ఇది చక్కని జలాశయంగా మారిందనాడు. ప్రజలు నీటిసరఫరాచేస్తూ, అనాదు వేలకొలది ఎకరాల సాగుకు దీని జలం పనికివచ్చేది. ప్రస్తుతం ఈచెరువు కాదు గదా, నీటి చుక్కకూడా లేదు. అప్పటి పెద్ద పెద్ద కట్టలు అక్కడక్కడ కన్పిస్తాయి. తటాక ప్రదేశంలో నగరం వెలిసింది.

నేటి నల్లగొండ పట్టణంలోగల పాట్లు గడ్డ, మాల్‌బాలి, బుషీర్‌బాగ్, షాహిర్ బంగ్లా, జమ్మామసీదు పేట, బాకలివాడ, లైన్‌వాడ మొదలగు పేటలన్నీ అనాటి తటాక ప్రదేశంలోనివే. కుతుబ్ షాహీల కాలంనాటి శిలాఫలకంపై చెక్కబడ్డ ఒక చక్కని శాసనం వుంది. దీనిపై పారసీ, తెలుగు లిపులు స్పష్టంగా, వెడివెడిగా వ్రాయబడ్డాయి. ఈ శాసనంపల్ల తటాక నిర్మాణం, కాలం, తటాక విశిష్టతలు తేటతెల్లమగుచున్నాయి.

కొండకు దిగువలో కోట ముఖద్వారం పైపు ప్రస్తుతం బషీర్‌బాగ్ అనబడు తున్నపేటలో 18వ శతాబ్దపు నిర్మాణమగు ఒక చారిత్రక శిలా స్తంభం గలదు. దీని ఎత్తు 12 మీటర్ల (41 అడుగులు) పైన వుంటుంది. చుట్టుకొలత మీటరువుంటుంది ఈచక్కని శిలా స్తంభాన్ని ఏకశిలను పలచి కాకతీయ శిల్పులు చెక్కారు. దీనిలోని పనితనంచూస్తే అనాటి తెలుగు నిర్మాతలు శిలలను మలచి, విశిష్ట నిర్మాణాలు కావించి. అత్యంత నైపుణ్యాన్ని ప్రదర్శించినట్లు తెలుస్తుంది. ఇటువంటి శిలా స్తంభం ఈ ప్రాంతంలో మరొకటి లేదు. ఇది విశాలమైన శిలా వేదికపై అమర్చబడివుంది. కొండకు దిగువనగల జలాశయం కాకతీయులనాడే గలదని, దాని లోతును కొల్చుటకు వేసిన శిలా స్తంభమిది అనే అభిప్రాయంకూడా వుంది. పరిశోధనలవల్లగాని నిజానిజాలు వెలికిరావు. కోటకు పశ్చిమంగా దిగువలో ఏకశిలలో మలచిన సొంపైన శిలాద్వారంకాకతీయుల నాటిది గలదు.

క్రీ.శ. 1688 లో ఔరంగజేబు విజయంలో కుతుబ్‌షాహీల పాలన అంతం కావడంతో, నల్లగొండ మొగలాయిల సామ్రాజ్యంలో కలసి పోయింది. క్రీ.శ. 1724 లో మొగలుసుబేదారు నిజాం-ఉల్-ముల్క్ గోల్కొండ ప్రాంతానికి మొగలాయిల ప్రతినిధిగా నియమింపబడ్డాడు. ఇతడు స్వతంత్రం ప్రకటించినతర్వాత, ప్రాంత సర్వాధికారిత్వ నిజాంవంశస్థాపన జేశాడు, నల్లగొండ కోటకూడా నిజాం పాలనలోకి వచ్చింది.

ఈప్రాంత పాలకుల పతనోన్నత్యాలలో ముఖ్యపాత్ర వహించిన నల్లగొండ కోట, నిరంతర సమరఘాతాల్లో కడలినికి వచ్చి క్రీ.శ. 1750 నాటికి పూర్తిగా వైభవం నమై గత వైభవానికి సంపూర్ణంగా దూరమైంది.

ఎస్.ఆర్. కోటేశ్వరశర్మ

మహిళల హోదా

1945లో సమితిలో సభ్యత్వం గల 51 దేశాలలో దాదాపు 17 దేశాల ప్రతుత్వాలు స్త్రీలకు ఓటుహక్కు నిరాకరించాయి. కాగా ఇప్పుడు సమితిలో సభ్యత్వం ఉన్న 124 దేశాలన్నింటిలో మహిళలకు ఓటు హక్కు ఇవ్వడం జరిగింది. ఆ సంవత్సరంలో పనివిషయంలోనూ, పని పరిస్థితుల విషయంలోనూ పురుషులకూ, స్త్రీలకూ చట్టరీత్యా సమానమైన హక్కులు కల్పించే విషయమై సమితిలో కాక ప్రపంచ కార్మిక సంస్థ సమావేశాలలో మాత్రమే చర్చించారు. స్త్రీలు తమ ఆర్థిక అవసరాలు తీర్చుకొనే విషయంలో కల్పించ వలసిన హక్కులను అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది.

ప్రపంచ విద్యా, వైజ్ఞానిక, సాంస్కృతిక సంస్థలకు ఆసియాదేశాల జాతీయ సంఘాల ప్రతినిధి ప్రాంతీయ మహాసభలో రష్యా ప్రతినిధి మహిళల హోదా నాటికీ నేటికీ ఎలా పెరిగిందీ వివరిస్తూ ఒక వ్యాసం చదివారు. ఈ సమావేశం తన నెలలో న్యూఢిల్లీలో జరిగింది. ఈ సమావేశం ప్రస్తుత అంతర్జాతీయ మహిళాభ్యుదయ సంవత్సరంలో మహిళల స్థితిగతులు మెరుగు పరచడానికి ప్రపంచ వైజ్ఞానిక సంస్థ తలపెట్టిన కార్యక్రమాలు మరింత కట్టుదిట్టంగా శీఘ్రంగా అమలు జరపాలనీ వాటి పల్ల త్వరితాలు సిద్ధించేలా చూడాలనీ సిఫార్సు చేశారు. భారత దేశంలో మహిళల సంఖ్య అధికం కావడం వల్ల స్త్రీలకు సమానహక్కులు కల్పించడం ఒక పెద్ద సమస్యగా కన్పించింది. ఇందువల్లనే ఒకే విధమైన పని చేసే సందర్భంలో స్త్రీలకు పురుషులతో సమానంగా జీత భత్యాలు ఇవ్వాలని ఆదేశిస్తూ ప్రభుత్వం ఆర్డినెన్సు జారీ చేసింది.

ప్రస్తుత ఆధునిక కాలంలో సాంఘిక, ఆర్థికాది సమస్త రంగాలలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారు. వారు వివిధ రంగాలలో ప్రసంశనీయమైన కృషి చేస్తున్నారు. వివిధ రంగాలలో జరిగిన మొత్తం ఉత్పత్తిలో మూడవ వంతువరకు మహిళలు సాధించింది. వారు వైజ్ఞానిక, సాంస్కృతిక రంగాలలో కూడా ఎంతో సేవ చేశారు. ప్రపంచ విద్యా, వైజ్ఞానిక, సాంస్కృతిక సంస్థ గత దశాబ్దంలో మహిళల సమస్యల పరిష్కారం విషయంలో పూర్వం కంటె ఎక్కువ శ్రద్ధ వహించింది. ఈ సమావేశానికి హాజరు అయిన భారత ప్రతినిధి తమ ప్రసంగంలో మహిళలకు అందుబాటులో ఉండే లేదా వారు ఆపలంబిస్తున్న వృత్తులు పరిమితంగా ఉన్నదృష్ట్యా వారిసేవలను మరింత ఉత్తమంగా వినియోగించడం జరగాలనీ, అధిక సంఖ్యలో ఉన్న మహిళల శక్తి సామర్థ్యాలనుమరింతఎక్కువగా వినియోగంలోకి తీసుకొనినిరాదానిఉద్ఘాటించారు. వివిధ రంగాలలో అర్హతలు సంపాదించిన మహిళల పేర్లు వ్రాసిన రిజిస్టరు సిద్ధం చెయ్యాలనీ, మహిళలకు వారి ఇంటి పనుల విషయంలో పనిభారం తగ్గించేందుకు ఉపయోగించే క్రొత్త సాధనాలు రూపొందించాలనీ, తద్వారా మహిళలు అంతకంటే ఉత్తమమైన కార్యక్రమాలలో సృజనాత్మక కృషిలో పాల్గొనడానికి వీలు కల్పించాలనీ కూడా భారత ప్రతినిధి ఈ సందర్భంగా సూచించారు. ప్రాథమిక తరగతులనుంచి పై తరగతులదాకా బడి పిల్లలకు చెప్పే పాఠ్య గ్రంథాలలో అవసరమైన మార్పులు చేసి స్త్రీలు— పురుషులు సమానమనే అభిప్రాయం పిల్లలకు మొదటినుంచీ కలిగేలా చెయ్యాలని భారత ప్రతినిధి ఈ సమావేశంలో నొక్కి చెప్పారు.

ప్రపంచ విద్యా వైజ్ఞానిక, సాంస్కృతిక సంస్థ తమ పరిధిలో మహిళలకు, బాలికలకు విద్యా సదుపాయాలు కల్పించడానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని అదేశించింది. ఈ సంస్థ

తెలంగాణాలో స్థానిక సంస్థల చరిత్ర

(శివ పేజీతరువాయి)

అంగట్లు, జాతరలు, పండుగలు, అంటరాని తనం నిర్మూలన. సోమరి తనాన్ని తగ్గించటానికి చేపట్టే చర్యలు, పెళ్ళిళ్ళ సందర్భంలో దుబారాలను తగ్గించటానికి తీసుకొనే చర్యలు సాంఘికవిధుల క్రింద వస్తాయి. వ్యవసాయం, పశుపోషణ, కుటీర పరిశ్రమలు, మార్కెటు కమిటీలు సహకార సంఘాలు. సెంట్రీయ ఎరువులు క్రిమికీటక సంహారక మందులు, మేలు రకమైన విత్తనాలు, సమిష్టి వ్యవసాయ క్షేత్రాలు, చిన్నతరహా నీటి పారుదల వసతులు నీటి నిర్వహణలో పంచాయతీలకు చట్టబద్ధమైన అధికారం లభించింది. పశు సంపద పర్యేక్షణలోను జనాభా పర్యేక్షణలోను గ్రామ పంచాయితీలు తోడ్పడవలసి ఉంది. ఇన్నేసి కార్యక్రమాలను ప్రభుత్వం గ్రామ పంచాయతీల కప్పగించిందంటే దాని అర్థం ప్రభుత్వం చేబట్టుతున్న అభివృద్ధి కార్యక్రమాలలో స్థానిక ప్రజలకు భాగస్వామ్యం కల్పించటమే.

కారోబారీ :

ఈ చట్టంలో పంచాయతీల రోజువారీ కార్యక్రమాల నిర్వహణకు 'కారోబారీ' అనబడే ఒక కార్యనిర్వాహకుని పదవిని సృష్టించబడినది. గ్రామ పంచాయతీలు తీసుకొన్న నిర్ణయాలను అమలు పరిచే ముఖ్యమైన బాధ్యత 'కారోబారీ' దే. గ్రామ పంచాయతీల ఆదాయ, వ్యయ లెక్కల నిలవు సిద్ధపరుస్తాడు. కారోబారీ అను కలెక్టరు నియమించిన అధికార దుర్వినియోగంపై వీరిని తొలగించే బాధ్యతను గ్రామపంచాయతీలకే ఉంచారు.

న్యాయ సంబంధమైన విధులు- న్యాయ పంచాయతీలు

న్యాయ పంచాయతీకు 5 గురు న్యాయ వంచులు ఎన్నుకోబడతారు. న్యాయ వంచుగా ఎన్నుకయ్యే అభ్యర్థికి రెండు అర్హతలుండటం ముఖ్యమైనవి. (1) అభ్యర్థి స్థానిక నివాసి అయి ఉండాలి. (2) వ్రాయడం, చదవడం వచ్చిఉండాలి గ్రామ పంచాయత్ సభ్యులు న్యాయ పంచాయత్ సభ్యులుగా ఉండటాని కనర్హులు. న్యాయ పంచులు తమలో ఒకరిని "ప్రధాన్"గాను మరొకరిని "ఉప ప్రధాన్" గా ఎన్నుకుంటారు. వీరికాలపరిమితి మూడు సంవత్సరాలు. అవసరమయితే వీరి కాలపరిమితిలో ప్రభుత్వం ఒక సంవత్సరాన్ని పొడిగించవచ్చు. సత్ప్రవర్తన కోల్పోయిన న్యాయ పంచులను తొలగించటాని కవకాశం ఉంది. న్యాయ పంచాయత్ లకు ఒక పరిమితిలో సివిల్ క్రిమినల్, రెవిన్యూ అధికారాలొసగబడ్డాయి. అవసరమైనప్పుడు మున్సిఫ్ మెజిస్ట్రేటు సలహా కోరటానికి వాటికి చట్టబద్ధమైన అధికారాలున్నాయి. సివిల్ కేసులలో నూరు రూపాయల విలువగల కేసులపరకే విచారించటానికి వీటి కధికారమున్నప్పటికీ ప్రభుత్వం న్యాయ పంచాయత్‌ల పరిష్కారమే ఉచితమైనదన్న అభిప్రాయానికి వచ్చినప్పుడు 500 రూ. ల వరకు గల కేసులు కూడా వీటికి అప్పగింపవచ్చు. మూల్యంతో సంబంధం లేకుండా ఇరు పక్షాలు యిష్టపడినప్పుడు ఏ కేసునైనా మధ్యవర్తి పరిష్కారం న్యాయ పంచాయతీలను కోరవచ్చు. కొన్ని హెచ్చేస్తీ కేసులు కూడా న్యాయ పంచాయత్ విచారణ కొచ్చాయి.

మధ్యవర్తి పరిష్కారం గ్రామీణ వాలంటీర్ల దళం

హైదరాబాద్ గ్రామపంచాయతీచట్టంలో మధ్యవర్తి పరిష్కార సంఘాల స్థాపన ముఖ్యమైన అంశంగా పరిగణనకొచ్చింది. ఈసంఘంలో ఇరుపక్షాలకుచెందిన చెరొక సభ్యుడు, మూడవ స్వతంత్ర సభ్యుడు గ్రామ సర్పంచ్. ఉపసర్పంచ్ ఉంటారు ఒక కేసు మధ్యవర్తి పరిష్కార సంఘంలో పరిశీలన కున్నప్పుడు అదే సమయంలో న్యాయ పంచాయత్ పరిశీలనలో ఉండడానికి అవకాశం లేదు. ఈ సంఘంలో పరిష్కారం కాలేదని భావ పడ్డప్పుడు ఏ కేసునైనా మధ్యవర్తి పరిష్కారం న్యాయ పంచాయతీలను కోరవచ్చు. కొన్ని హెచ్చేస్తీ కేసులు కూడా న్యాయ పంచాయత్ విచారణ కొచ్చాయి.

మధ్యవర్తి పరిష్కారం గ్రామీణ వాలంటీర్ల దళం

హైదరాబాద్ గ్రామపంచాయతీచట్టంలో మధ్యవర్తి పరిష్కార సంఘాల స్థాపన ముఖ్యమైన అంశంగా పరిగణనకొచ్చింది. ఈసంఘంలో ఇరుపక్షాలకుచెందిన చెరొక సభ్యుడు, మూడవ స్వతంత్ర సభ్యుడు గ్రామ సర్పంచ్. ఉపసర్పంచ్ ఉంటారు ఒక కేసు మధ్యవర్తి పరిష్కార సంఘంలో పరిశీలన కున్నప్పుడు అదే సమయంలో న్యాయ పంచాయత్ పరిశీలనలో ఉండడానికి అవకాశం లేదు. ఈ సంఘంలో పరిష్కారం కాలేదని భావ పడ్డప్పుడు ఏ కేసునైనా మధ్యవర్తి పరిష్కారం న్యాయ పంచాయతీలను కోరవచ్చు. కొన్ని హెచ్చేస్తీ కేసులు కూడా న్యాయ పంచాయత్ విచారణ కొచ్చాయి.

"పొలం పనులు"

రబీ వరిని సాగుచేసే ప్రాంతాలలో ఈ నెలలో నారు మళ్లు పోసుకొని నారు తయారు చేసుకొని వీలైనంత త్వరలో నాట్లు వేయటం పూర్తిచేసుకోవాలి. ఈ ప్రాంతాలలో ఎత్తయిన నారు మళ్లను తయారు చేసుకోవాలి, మళ్లమధ్య కాలి బాటలను విడవాలి. ఒక్క చదరపు మీటరు నారు మడికి యాభై అరవై గ్రాముల విత్తనం చొప్పున ఎనిమిది పందల నుండి పెయ్యి చదరపు మీటర్ల నారు మడికి అంటే పదహారు నుండి ఇరవై సెంట్ల నారు మడికి యాభై, అరవై కేజీల విత్తనం వాడాలి ఈవిధంగా పెంచినారు ఒక హెక్టారు విస్తీర్ణంలో నాటటానికి సరిపోతుంది. నారు మళ్లలో వలేముందు విత్తనాన్ని అగ్రసాన్, పెరసాన్ క్యాస్టాన్ పందులలో దేనితోనైనా కలిపి విత్తన శుద్ధి చేయాలి. తూకాన్ని బట్టి ఒక భాగం అగ్రసాన్ లేదా పెరసాన్ మందుకు నాలుగు వందల భాగాల విత్తనాలను కలపాలి. లేదా ఒకభాగం క్యాస్టాన్ మందుకు మూడువందల- భాగాల విత్తనాన్ని కలపాలి. ఈ విధంగా విత్తన శుద్ధి చేయటంవల్ల విత్తనంద్వారా వ్యాపించే తెగుళ్లు పైరును ఆశించకుండా అరికట్టవచ్చు. తరువాత విత్తనాన్ని ఇరవై నాలుగు గంటలసేపు నీటిలో నానబెట్టి మప్పైఆరు నుండి నలభై ఎనిమిది గంటలపాటు మందెకట్టిపుంచాలి. ఈ విధంగా మొలకెత్తిన విత్తనాన్ని పల్చగా నీరు కట్టిన మళ్లలో చల్లాలి. ఈ మళ్లలో విత్తనాన్ని పల్చగా చల్లితే నారు ఆరోగ్యంగానూ దృఢంగానూ పెరుగుతుంది. నారు మడికి మొదటి కొద్దిరోజుల వరకు ఎక్కువగా నీరు పెట్టకుండా చూసుకోవాలి.

జొన్న పైరు విత్తన ఇరవైఐదు మప్పైరోజుల నుండి ఈ పైరును కాండం తొలిచే పురుగు ఆశించే అవకాశముంది. ఇది ఆశించిన చోట్ల దీని నివారణకు ఇరవై శాతం ఎండ్రిన్ మందును గాని మప్పైఐదు శాతం ఎండోసల్ఫాన్ మందునుగాని ఎకరానికి నాలుగు వందల యాభై మిల్లీమిటర్ల చొప్పున నీటిలో కలిపి పైరు మీద చల్లాలి. ఈ మందును జొన్న మొలకెత్తిన వారం రోజులకు ఒకసారి పదిహేను రోజులకు ఒకసారి ఇరవైఐదు రోజులకు ఒకసారి చొప్పున మూడుసార్లు చల్లటం మంచిది.

ప్రతి పైరును ఆశించే నల్ల మచ్చ తెగులు నివారణకు యాభై శాతం రాగి సంబంధమైన మందును ఎకరానికి తొమ్మిది వందల గ్రాములను నీటిలో కలిపి చల్లాలి. దీనితోబాటు అగ్రిమైసిన్ మందును యాభై గ్రాములను కూడా కలిపి చల్లితే ఈ నల్లమచ్చ తెగులు బాగా అరికట్ట బడుతుంది.

నాట్లు ముందు వేసుకోవడంవల్ల ప్రయోజనం

ఇప్పుడు రబీ వరి నారు మళ్లు పోసుకునే సమయం. వీలైనంత త్వరలో ఈ నారు మళ్లు పోసుకుని నారు తయారు చేసుకుని నాట్లు ముందుగా వేసుకోవటం లాభదాయకంగా వుంటుంది. ఇట్లా నాట్లు ముందుగా వేసుకోవటం వల్ల పెట్టుబడి నెలాఖరుకల్లా కోతకు తయారవుతుంది. దీనివల్ల పైరుకు పూత సమయంలోనూ, గింజ కట్టే సమయంలోనూ నీటి ఎద్దడి లేకుండా వుంటుంది. అంతేగాక పైరు కంకి వేసే దశలో తెల్లకంకిపురుగు వల్ల నష్టం కలుగకుండా కూడా వుంటుంది ఇవేగాక రబీ కాలంలో వాతావరణం అనూకూలంగా వుండటం, ఎరువులను పైరు బాగా వినియోగించుకో గలుగటం మొదలైనవి ముందుగా నాటిన రబీ వరి పైరు నుండి అధిక దిగుబడులను సాధించటానికి దోహదంచేస్తాయి. ముందుగా నాటిన రబీ వరి పైరు తక్కువగా నాటిన రబీ వరి పైరుకంటే దిగుబడులను ఎక్కువగా ఇస్తుందని గత కాలంలో జరిగిన పరిశీలనల వల్ల, రైతుల అనుభవాలను బట్టి కూడా ఋజువైనదే. రబీ వరిని సాగు చేసే ప్రాంతాలకు ఆయా ప్రాంతాలకు అనువైన అధిక దిగుబడి వరి రకాలు ఏమిటంటే తెలంగాణా జిల్లాలన్నింటికి ఆర్. పి. నాలుగు-పద్నాలుగు, తెల్లహంస రకాలు, కర్నూలు, కడప, అనంతపూర్ జిల్లాలకు జయ, సోనా, ఆర్. పి. నాలుగు-పద్నాలుగు, ఐ. ఇ. టి. పదిహేడు వందల ఎనభై ఐదు రకాలు, చిత్తూర్-జిల్లాకు సోనా, జయ. ఐ.ఆర్-ఇరవై, ఆర్. పి. నాలుగు పద్నాలుగు, ఐ. ఇ. టి. పదిహేడు వందల ఎనభై ఐదు రకాలు కాబట్టి రైతులు ఈ రకాలనే ఎన్నుకొని సాగు చేసుకోవాలి.

గోదుమను ఇంకా విత్తని ప్రాంతాలలో ఇప్పుడు వెంటనే విత్తుకోవాలి. "ఇప్పుడు విత్తటమ్టుడు" హెక్టారుకు నూటయాభై కేజీల విత్తనాన్ని వాడవలసి వుంటుంది.

వరి పొలాల్లో ముఖ్యంగా పైరు కంకి దశలో వున్నప్పుడు ఎలుకలవల్ల జరిగే హాని ఎక్కువగా వుంటుంది. ఈ ఎలుకలను జింక్‌ఫాస్ఫైడ్ మందును ఆహారంలో కలిపి ఎకరాబెట్టి గాని లేదా అల్యూమినియం ఫాస్ఫైడ్ బిళ్లలను ఎలుకల బొరియల్లో వేసిగాని నిర్మూలించవచ్చు.

పొగాకుకు లద్దె పురుగు

పొగాకు పైరుకు లద్దె పురుగువల్ల ఎక్కువ నష్టం కలుగుతుంది. ఇది లేత ఆకుల్నీ రసంగల కాండాలను పూర్తిగా తినివేసి నష్టం గలుగజేస్తుంది. ఇవి పగటిపూట మట్టి బెడ్డలలో దాగి రాత్రి వేళల్లో మొక్కలను ఆశించి నష్టంకలుగ చేస్తుంది. ఇది ఆశించిన చోట్ల వెంటనే మప్పైఐదు శాతం కార్బారిల్ పొడిని ఎకరానికి రెండు కేజీలను గాని నీటిలో కలిపి సాయంత్రం వేళల్లో పైరు మీద చల్లి నివారించాలి. చల్లేటప్పుడు మొక్కల మొదళ్లమీద మందు నీరు బాగా పడేటట్లుగా చల్లితే మట్టి బెడ్డలలో దాదివుండే పురుగులు కూడా బాగా అరికట్టబడతాయి.

పొగాకు పైరుమీద కొన్ని రకాల స్వనరక్షణ మందులువాడితే అనుకూల్యత దెబ్బతిని దిగుబడి తగ్గిపోతుంది. ఆ విధంగా వాడకూడని మందులు ఏమిటంటే:- ఎండ్రిన్, డి.డి.టి. బి.హెచ్.సి లిండెన్ ఆల్డ్రిన్, డయల్డ్రిన్, టాక్సాఫీన్ మందులు. పొడి రూపంలో వున్న వస్త్రరక్షణ మందులను కూడా పొగాకు పైరుమీద వాడకూడదు. అయితే ఎసోసల్ఫాన్, కార్బారిల్, మిథైల్‌పెరథాన్, థయోమిటాన్, డైమిథోయేట్, పాస్ఫోమిడాన్ మందులను ఈ పైరు మీద సురక్షితంగా వాడవచ్చు.

రబీ జొన్నను విత్తిన ప్రాంతాలలో పైరును ఇరవైఐదు, మప్పైరోజుల వయస్సు వచ్చే వరకూ ఈ పైరును మొవ్వుతంపే ఈగ బారినుండి కాపాడుకోవాలి. ఇది ఆశించిన చోట్ల దీని నివారణకు వెంటనే యాభై శాతం డి. డి. టి. మందును ఎకరానికి రెండు కేజీలను గాని లేదా ఇరవై శాతం ఎండ్రిన్ మందును గాని మప్పైఐదు శాతం ఎండోసల్ఫాన్ మందును గాని ఎకరానికి నాలుగువందల యాభై మిల్లీమీటర్లను నీటిలోకలిపి పైరు మీద చల్లాలి.

కడపజిల్లాలో ఖరీఫ్ వరినాట్లు ఆలస్యంగా వేసిన ప్రాంతాలలో అక్కడక్కడ వరిపైరును నాముఅంటే ఆకు చుట్టు పురుగు ఆశించివుంది. ఖరీఫ్ వరి నాట్లు ఆలస్యంగా వేసిన ఇతర ప్రాంతాలలో కూడా ఈ వరిపైరును ఈ పురుగు ఆశించవచ్చు ఇది ఆశించిన చోట్ల పదిశాతం బి.హెచ్.సి. పొడిని గాని పదిశాతం కార్బారిల్ పొడినిగాని పదిశాతం డాక్సాఫీన్ పొడినిగాని ఎకరానికి పదికేజీల చొప్పున పైరుమీదచల్లి దీని నివారించాలి.

పేరుశనగ పైరును వీటిసాగున రబీ పంటగా ఈ నవంబర్‌లో ఎత్తుకొని సాగు చేసుకోవచ్చు టి.యం.పి రెండు స్పానిష్ ఇంప్రూవ్‌డువంటి గుత్తిరకాలను ఇప్పుడు వేసుకోవచ్చు.

కందిపైరును ఇప్పుడు కాయ తొలిచే పురుగువ్యాపించే అవకాశముంది. ఈ పురుగుకాయల్లో రంధ్రాలుచేసి ఎదుగుతున్న గింజలను తినివేసి నష్టం కలుగచేస్తుంది. కనుక ఇది ఆశించిన చోట్ల వెంటనే నలభైశాతం మోనోక్రోటోఫాస్ మందును ఎకరానికి ఐదువందల మిల్లీలీటర్లను గాని యాభైశాతం ఫోరేటియాన్ మందును ఎకరానికి మూడువందల మిల్లీలీటర్లనుగాని లేదా యాభైశాతం డి.డి.టి మందును ఎకరానికి రెండు కేజీలను గాని నీటిలోకలిపి పైరుమీదచల్లి దీనిని నివారించాలి.

సులభంగా లభ్యమయ్యే చెత్తా, చెదారం, కలుపుమొక్కలు, ఆకులు, పేడ మొదలైన వాటితో విలువైన కంపోస్టు ఎరువును సులువుగా తయారు చేసుకోవచ్చు. కంపోస్టు ఎరువును శాస్త్రీయంగా తయారుచేస్తే పంచి విలువైన నేంద్రియపు ఎరువుగా ఇది రైతులకు లభ్యమవుతుంది. ఈ ఎరువు వాడకంవల్ల ఇసుక నేలల్లో నీరు నిలుపుకొనే శక్తి, నల్లరేగడి పంట జిగట నేలల్లో గుల్లదనం కలుగుతాయి. కంపోస్టు ఎరువు వాడకంవల్ల భూమి స్వభావంలో పంటలకు అనుకూలమైన కొన్ని మార్పులుకూడ జరుగుతాయి. కంపోస్టు ఎరువులో సేంద్రియ పదార్థము ఎక్కువగా వుంటుంది. కాబట్టి ఈ ఎరువు వాడకంవల్ల భూములకు సేంద్రియ పదార్థము సరఫరాచేసినట్లు అవుతుంది. కాబట్టి ఈ కంపోస్టు ఎరువును విరివిగా తయారుచేసి పొలాలకు వాడుకోవటంవల్ల రైతులకు లాభదాయకంగా వుంటుంది.

తెల్ల కంకి పురుగు నివారణలో పొయం

అనంతపూర్ జిల్లాలో ఖరీఫ్ వరి నాట్లు ఆలస్యంగా వేసిన ప్రాంతాలలో అక్కడక్కడ వరిపైరును నాముఅంటే ఆకు చుట్టు పురుగు ఆశించివుంది. ఖరీఫ్ వరి నాట్లు ఆలస్యంగా వేసిన ఇతర ప్రాంతాలలో కూడా ఈ వరిపైరును ఈ పురుగు ఆశించవచ్చు ఇది ఆశించిన చోట్ల పదిశాతం బి.హెచ్.సి. పొడిని గాని పదిశాతం కార్బారిల్ పొడినిగాని పదిశాతం డాక్సాఫీన్ పొడినిగాని ఎకరానికి పదికేజీల చొప్పున పైరుమీదచల్లి దీని నివారించాలి.

మినుము పైరు ఇరవైఐదు, మప్పైరోజుల వయస్సు వచ్చే వరకూ ఈ పైరును మొవ్వుతంపే ఈగ బారినుండి కాపాడుకోవాలి. ఇది ఆశించిన చోట్ల దీని నివారణకు వెంటనే యాభైశాతం డి. డి. టి. మందును ఎకరానికి రెండు కేజీలను గాని లేదా ఇరవై శాతం ఎండ్రిన్ మందును గాని మప్పైఐదు శాతం ఎండోసల్ఫాన్ మందును గాని ఎకరానికి నాలుగువందల యాభై మిల్లీమీటర్లను నీటిలోకలిపి పైరు మీద చల్లాలి.

పెట్టుబడిలేని లాభం

అవి కలు మాములాం రోజులు. అదిగో ఆ దోవ వెంబడి వెళ్ళే ఇద్దరు దేవుళ్లు మాములాల్లో పాట పాడేందు కొచ్చింద్రు. అల్లదూరు గిక్కన్నే యిందలవాయి దగ్గర. అల్లిద్దర్లో ఒక్కని పేరు వీరిగాడు. ఇంకొక్కని పేరు రాజిగాడు. ఎన్నల్లైంది అల్లు అంగీలు తొడుక్కున్నరు. ఎఱ్ఱగా అల్లనోల్లె అశేసుకున్నరు.

నేంజెప్పింది యాదుందా! పెళ్ళు, పెళ్ళు.

అరేయ్ రాజిగా, వీరిగా యాడికోతుండ్రా! అవి కేకేస్తూ దగ్గరికొచ్చిండు! మల్లిగాండు.

మల్లిగాండి కూడ యిందలవాయె.

గిండ్ల సినిమ కోతున్నుండా! మరి నువు గిటెబొచ్చినవురా! అనడిగింద్రు రాజిగాడు వీరిగాడు.

మనసరపంచి దొరెంబడి అచ్చిన్రా!

బెప దేవదాసు

దేవు దొరగూడ కల్లు మాములాల పాట పాట పాడుతుండుగ్రా!

ఎంపేంటి! మందొరగూడ పాట పాడ్తాండా! ఇసిత్రంగా వుందే! అని ఒకే సారి అన్నారు రాజిగాడు. వీరిగాడు.

"అవున్రా! పీరెంత పాడితే అంత కంటే ఎక్కువే పాడుతార్రా మా దొర" అని బెదిరించిండు మల్లిగాడు.

ఈ సారి మనసోల్లో మన్నువడ్డకేలా! రాజిగా దొరమీద మనం యాడ పాడతాండా అన్నాడు బాగా వీరిగాడు.

"అవున్రా" అన్నాడు రాజిగాడు.

"దొర పాడకుంటా నేడు దా న్కి ఏదన్న ఇకుపుతుంటారా మల్లిగా" అనడిగిండు రాజిగాడు.

"మా సెయ్యొచ్చురా! కాని, బాగా అర్చయిద్దిరా!"

ఎంతత్దేంటా! అన్నారు అమాయకులు.

"ఎయ్యి రూపాయలేరా!"

అఁ దేంటీ యెయ్యి రూపాయలా! అఁ పర్వాలేదురా ఇగో తీస్కొరా! యెయ్యి రూపాయలు యెల్లిగాని చేతిలో పెట్టిండు రాజిగాడు.

"ఏయ్యి రూపాయలు తీస్కొన్కి మా కొరకొడ్కి పొయ్యొత్తరా" అంటూ గబగబా వెళ్ళిపోయిండు మల్లిగాడు.

* * *

మల్లిగా! పోయిన పనేమైంది రా! అనడిగిండు సదువంచ్.

మీరు సెప్పినట్లే చేశాన్దొర!

యెయ్యిరూపాలిచ్చిండ్రు దెబ్బకుళయ పడ్డాన్దొర.

"అరేయ్! నువ్వు పక్కగా సిన్మా కెళ్ళా! అంటూ పదిరూపాయల నోటు యెల్లిగాని చైపు ఇసిరేసిండు సదువంచ్ దొర".

మిల్లీలీటర్ల చొప్పున నీటిలో కలిపి పైరు మీద చల్లాలి.

రైతులారా త్వరపడండి !

అధికపంటను పండించుటకు మంచి నాణ్యమైన విత్తనములు వాడండి.

తక్కువధరకు అధికదిగుబడినిచ్చు కొత్తరకపు వరి మరియు గోధుమ విత్తనములు కొరకై చూడండి.

జ్యోతి అగ్రికల్‌చర్ ట్రేడింగ్ కంపెని
20-1-419. కోఠిబస్టి.
హైదరాబాద్ ఫోన్ 51448
(ఆర్-6854)

ఎస్.ఎస్.సి. తప్పినవారా?

Special coaching classes for failed candidates (separately for boys and girls) in English, Telugu, Hindi and Urdu media are scheduled to commence on 8th Dec. 75. The entire course will be thoroughly revised and notes given on all important topics within these three months. Failed candidates as well as those appearing privately for SSC in March '76 may take advantage of these special classes by joining us atonce. The fees for the entire course (all subjects) is Rs. 100/- only. One or two subjects Rs. 50/- only.

పీపుల్స్
ట్యుటోరియల్ కాలేజి
గన్‌ఫౌండ్రి రోడ్, హైదరాబాద్,
ఫోన్ నెం: 34936.

దీర్ఘరోగులకు ఉత్తమసిద్ధవైద్యం

హ్వ ప్రయోగం అంగం చిన్న తై అవసర కాలమందు అసంతృప్తి. శుక్ర నష్టము నపుంసకత్వము హెర్నియా చర్మవ్యాధులు. పోస్టుద్వారా కూడా వైద్యం చేయబడును. పరిటీజం (బుద్ధ) మాత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండా రండి డా॥ దేవర: ఫోన్:551. మార్వాడీగుడి వద్ద తెనాలి బ్రాంచి 8-8. కాజీ స్ట్రీట్ మద్రాస్-17

శ్రీ ఆండాళ్ కల్యాణ వేదిక

మీ బిడ్డలు, బంధు మిత్రుల పిల్లల వివాహాది శుభకార్యములు చేయదలుచుకొన్నచో శ్రీ ఆండాళ్ నిలయములోని వసతులను ఒకసారి దర్శించండి. అత్యంత ఆధునికమైన వసతులతో, విశాలమైన ఆవరణలో హాయిగలిగేవంట ఏర్పాటులతో, ఒకేసారి మూడువందలమంది కూర్చుని భోజనము చేయగలిగేటట్లు ఉన్న పెద్దహాలు అందరికీ నచ్చేటట్టు వున్నది.

శ్రీ లక్షిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడైన శ్రీవేంకటేశ్వరస్వామి శ్రీఆండాళ్ అమ్మవారి సన్నిధానములో అందరి ఆనందము కొరకు కల్యాణ వేదిక ఏర్పాటు చేయబడినది. విచరములకు ఒకసారి యీ క్రింది చిరునామాను సంప్రదించండి.

శ్రీ ఆండాళ్ నిలయం
ఫోన్ నెం. 59050
నెం. 16-11-763 దిల్‌సుఖ్‌నగర్-2
హైదరాబాద్-36

విదేశాలలో చదువుకై జాతీయ స్కాలర్‌షిప్‌లు

ఈ వార్తాపత్రికలో 28-10-75న ప్రకటింపబడిన davp. ప్రకటన నెం. 75/322కు వివరము.

1976-77 లో విదేశాల్లో చదువుకై జాతీయ స్కాలర్‌షిప్ పథకం దిగువ 50 స్కాలర్‌షిప్‌లను ఇచ్చుటకు దరఖాస్తులు స్వీకరించే అఖరు తేదీ 1975 డిసెంబర్ 10 వ తేదీవరకు పొడిగింపబడినది.

ఫారాల సరఫరాకై అభ్యర్థనలు

సెక్రటరీ, మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ సోషల్ వెల్ఫేర్ పేరిట ఒక రూపాయికి పోస్టలు ఆర్డరుతో, స్వంత చిరునామాగల (28 సెం.మీ-12 సెం.మీ.) స్టాంపులుంటింపని కవరుతో పంపిన 1975 డిసెంబరు 3వ తేదీలోగా పరిశీలింపబడును.

భారత ప్రభుత్వము
విద్యా మరియు సాంఘిక సంక్షేమ మంత్రిత్వశాఖ ఎస్.ఎస్-5 సెక్షన్, రూమ్ నెం. 304, 'సి' వింగ్, శాస్త్రిభవన్, న్యూఢిల్లీ-110001
davp. 75-439

36వ అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనం
హైదరాబాద్
1976 జనవరి 1 తేదీ నుండి
ఫిబ్రవరి 10 వ తేదీ వరకు
నేడు స్టాల్సుకు దరఖాస్తులకు ఆఖరుతేదీ

పంచాయతీరాజ్‌సంస్థలు: ప్రజాస్వామ్యం

(శివ పేజీతరువాయి)

వంతం కావడానికి సమర్థులైన నాయకులు కావాలి. వారికి పాలనా విషయాలలో తగిన శిక్షణ కావాలి. ఆ విధమైన అనుభవమూ, శిక్షణా వారికి స్థానిక సంస్థల ద్వారా ఎక్కువగా లభిస్తుంది. ఈ నాడు మన ప్రభుత్వంలో వున్న మంత్రులలో సగానికి పైగా పంచాయతీ రాజ్య సంస్థల ద్వారా శిక్షణ పొందినవారే.

